


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

బుధవారం | 18 | జూన్ | 2025 | పేజీలు : 19






## కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో

# లక్ష కోట్లు దోపిడి చేశారు

ప్రమాదకరమైన డిజైన్ తో ప్రాజెక్టు నిర్మించారు

బిఆర్ఎస్ నాయకులు సిగ్గు లేకుండా కాళేశ్వరం బ్రహ్మాండమంటున్నారు

కాంగ్రెస్ హయాంలో నిర్మించిన ప్రాజెక్టులు నేటికీ చెక్కుచెదరలేదు

ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

భూపాలపల్లి సూర్య ప్రతినిధి జూన్ 17 మేజర్ న్యూస్: గత బిఆర్ఎస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో లక్ష కోట్లు దోపిడి చేసిందని ప్రమాదకరమైన డిజైన్ తో ప్రాజెక్టు నిర్మించారని బిఆర్ఎస్ నాయకులు సిగ్గు లేకుండా కాళేశ్వరం బ్రహ్మాండమంటున్నారని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఎద్దేవా చేశారు. కార్యక్రమానికి ముందు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆధ్వర్యంలో మోరంచపల్లి నుండి పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు మిగతా 2లో..

భూపాలపల్లి లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

బహిరంగ సభలో పాల్గొన్న ఉప ముఖ్యమంత్రి, మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యే గండ్ర

ఘన స్వాగతం పలికిన పార్టీ శ్రేణులు

## సంక్షేమం,అభివృద్దే ప్రజా ప్రభుత్వ ధ్యేయం



8 లో

రాబోయే రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలు

ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్న ప్రజలపై భారం మోపకుండా సంక్షేమ పథకాలు

చెన్నాపూర్ లో సబ్ స్టేషన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

## కృషి వలుడికి ఘన నివాళులు

మంత్రి పొన్నం ప్రభాకర్




6 లో

## పోడు భూముల కోసం

# గిరిజన రైతుల పోరు

పాత తండాలో అటవీ అధికారులకు,గిరిజన రైతులకు మధ్య ఘర్షణ

కంచె పనులు చేస్తున్న జెసిబి వాహనాన్ని అడ్డగించిన గిరిజన మహిళా రైతు

పోడు భూములు లాక్కోవద్దని అధికారుల కాళ్ళ మీద పడ్డ మహిళ



ఇనుగుర్తి, జూన్ 17, మేజర్ న్యూస్ (సూర్య): అటవీ అధికారులకు, గిరిజన పోడు రైతులకు మధ్య ఘర్షణ జరిగిన సంఘటన మంగళవారం ఇనుగుర్తి మండలంలోని పాత తండా పరిధిలో చోటు చేసుకుంది. ఇనుగుర్తి మండల కేంద్రంలోని ఇనుగుర్తి సెక్షన్ లో గల సౌత్ ఫారెస్ట్ బీట్ లో ఉన్నటువంటి 1149 మిగతా 7లో..

# కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో లక్ష కోట్లు దోపిడి చేశారు

మొదటి పేజీ తరువాయి..

ఉపముఖ్యమంత్రి బట్టి మంత్రి శ్రీధర్ బాబు ఎంపీ కడియం కావ్యలకు ఘన స్వాగతం పలికారు. మంగళవారంభూపాలపల్లి జిల్లాలో 8.70 కోట్ల విలువైన సబ్ స్టేషన్ పనులకు శంకుస్థాపన,లు ప్రారంభోత్సవాల అనంతరం భూపాలపల్లి లో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చేసిన బహిరంగ సభలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు, మంత్రి శ్రీధర్ బాబు కడియం కావ్యలు మాట్లాడుతూ కాళేశ్వరం పేరిట గత ప్రభుత్వం రాష్ట్ర సొమ్ము దోపిడీ చేసిందని అత్యంత ప్రమాదకరమైన, డిజైన్ తో నిర్మించిందని ఎన్డిఎస్ఏ చెప్పినట్లు తెలిపారు. ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు కట్టిన ప్రాజెక్టులకు చిన్న పగులు కూడా రాలేదన్నారు. రాష్ట్రంలో ఇల్లు లేని, ఆదాయం లేని కుటుంబాలు ఉండొద్దని.. ఆకలితో ఏ ఒక్కరు బాధపడొద్దని రాష్ట్ర ప్రభుత్వ లక్ష్య మని తెలిపారు. రాష్ట్రంలో సంక్షేమాన్ని వెనుకబడనివ్వమని అభివృద్ధిని ఆగనివ్వమని ఉపముఖ్యమంత్రి స్పష్టం చేశారు. గతంతో పోలిస్తే ఈ సంవత్సరం 2 వేల మెగావాట్ల విద్యుత్ అదనపు డిమాండ్ వచ్చినా రాష్ట్రంలో ఒక్క నిమిషం అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేసిన చరిత్ర రాష్ట్ర ప్రభుత్వానిదని తెలిపారు. ఉచిత విద్యుత్ పథకాల కోసం రాష్ట్ర ప్రజల పక్షాన ప్రభుత్వం ప్రతి సంవత్సరం 13,992 కోట్లు ఖర్చు చేస్తుందని అన్నారు.కాళేశ్వరం ప్రాజెక్టును ఇంజనీర్ల పని వారిని చేయకుండా బి ఆర్ ఎస్ నేతలు డిజైన్ చేయడం, పనుల్లో పూర్తిగా జోక్యం చేసుకోవడంతో పెద్ద ఇబ్బంది వచ్చి పడిందని డిప్యూటీ సీఎం అన్నారు. కాంగ్రెస్ వస్తే కరెంటు ఉండదని ఎన్నికల ముందు టిఆర్ఎస్ నేతలు ప్రచారం చేశారు, 2025 మార్చిలో 17,162 మెగావాట్ల పీక్ డిమాండ్ ఏర్పడిందని టిఆర్ఎస్ నేతల పాలన కాలం 2023 మార్చి తో పోలిస్తే ఈ సంవత్సరం 2 వేల మెగావాట్లు డిమాండ్ అధికంగా వచ్చిందని అయినా ఒక్క నిమిషం కూడా విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా రాష్ట్ర ప్రజలకు సేవ చేసిన చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానికి అని డిప్యూటీ సీఎం అన్నారు. ఈ విజయం సాధించిన లైన్మెన్ నుంచి సిఎండి వరకు రాష్ట్ర ప్రభుత్వ పక్షాన అభినందనలు తెలియజేస్తున్నట్టు తెలిపారు.రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్తు పథకానికి ఇప్పటివరకు 16 వేల కోట్లు ప్రభుత్వం విద్యుత్ సంస్థలకు చెల్లించింది, రాష్ట్రంలో 50 వేల కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్ సరఫరా చేస్తున్నామని తెలిపారు .ప్రభుత్వ విద్యా సంస్థలకు ఉచితంగా విద్యుత్ సరఫరా చేస్తున్నామని మొత్తంగా ఉచిత విద్యుత్ పథకాలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రజల పక్షాన ప్రతి సంవత్సరం 13,992 కోట్లు విద్యుత్ సంస్థలకు చెల్లిస్తుందని వివరించారు. ఆర్థిక ఇబ్బందులు ఎన్ని ఉన్నప్పటికీ ఈ రాష్ట్రంలో సంక్షేమాన్ని వెనుకబడనివ్వం అభివృద్ధిని ఆగనివ్వం అని డిప్యూటీ సీఎం తెలిపారు. రాష్ట్రంలో ఏ ఒక్కరు ఇల్లు లేకుండా, ఆదాయం లేకుండా ఇబ్బంది పడొద్దు ఈ రాష్ట్రంలో ఏ ఒక్కరు ఆకలితో ఏ ఒక్కరూ ఎంత మాత్రం ఇబ్బంది పడొద్దు అనేదే ప్రజా ప్రభుత్వం ఆలోచన అన్నారు.ప్రజల పక్షాన కాదు పాలకుల పక్షాన నిలబడాలని బీఆర్ఎస్ నేతలు కోరుకుంటున్నారని, కానీ మేము ప్రతిరోజు 18 గంటల పాటు ప్రజల కోసమే పనిచేస్తున్నామని



తెలిపారు.ఇప్పటివరకు రైతు భరోసా కింద 13,600 కోట్లు జమ చేశాం, నిన్న హైదరాబాదులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఆర్థిక శాఖ నుంచి రైతాంగానికి 1.49 కోట్లు 39 వేల ఎకరాల రైతుల ఖాతాల్లో రైతుబంధు నిధులు జమచేశామని తెలిపారు. మొత్తం తొమ్మిది రోజుల్లో 9 వేల కోట్లు రైతు భరోసా కింద రైతుల ఖాతాల్లో జమ చేసిన చరిత్ర ఈ దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేదన్నారు. రైతుల సంక్షేమం కోసం ఇందిరమ్మ ప్రభుత్వం ప్రతి సంవత్సరం 70 వేల కోట్లు ఖర్చు చేస్తుందని, ఐదు సంవత్సరాల కాలంలో 3.50 లక్షల కోట్లు ఖర్చు చేయబోతున్నామని,ఇది న భూతో న భవిష్యత్తు.. ఇన్ని వేల కోట్లు రైతుల కోసం ఖర్చు చేస్తున్నామని ధైర్యంగా చెప్పడం సంతోషంగా ఉందని డిప్యూటీ సీఎం అన్నారు. కేవలం భూమి ఉన్న రైతులకే కాదు భూమిలేని రైతు కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద ఏడాదికి 12 వేలు జమ చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో కోటి కుటుంబాలకు సన్న బియ్యం పంపిణీ పెద్ద ఎత్తున జరుగుతుందని, సన్న బియ్యం కోసం రాష్ట్ర ప్రభుత్వం 13,525 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. 10 సంవత్సరాలు పరిపాలించిన బిఆర్ఎస్ నేతలు పేదలకు ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఎందుకు నిర్మించలేదని ప్రశ్నించారు. ఈ ప్రభుత్వం ప్రతి శాసనసభ నియోజకవర్గంలో 3500 ఇళ్ల చొప్పున మొదటి దశలో నాలుగున్నర లక్షల ఇల్లు 22,500 కోట్లతో నిర్మిస్తున్నామని అన్నారు. అధికారంలోకి వచ్చిన 16 నెలల కాలంలోనే 56 వేల ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామని, మరో 30 వేలు ఉద్యోగాలు ఇచ్చే ప్రక్రియ ప్రాసెస్ లో ఉన్నాయని అన్నారు. ఉద్యోగాలు రాని యువత కోసం ఎనిమిది వేల కోట్లతో ఐదు లక్షల మంది యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు రాజీవ్ యువ వికాసం పథకం తీసుకు వచ్చామని అన్నారు. 10 సంవత్సరాలు టీఆర్ఎస్ నేతలు డ్వాక్రా సంఘ సభ్యుల గురించి మర్చిపోయారని, రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి రాగానే కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా మొదటి సంవత్సరం 21 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు ఇచ్చామని, 5 సంవత్సరాల్లో లక్ష కోట్ల రూపాయలు వడ్డీ లేని రుణాలు స్వయం సహాయక సంఘ సభ్యులకు ఇస్తామని అన్నారు. పేదలకు ప్రపంచ స్థాయి విద్యను అందించేందుకు ఎవరి అంచనాలకు అందని రీతిలో మొదటి దశలో 100 నియోజకవర్గాల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణానికి 11,500 కోట్లు మంజూరు చేసామన్నారు. సంక్షేమ వసతి గృహాల్లోని విద్యార్థుల కోసం 40 శాతం వైట్ చార్జీలు 200 శాతం కాస్మోటిక్ చార్జీలు పెంచామని తెలిపారు. సంక్షేమం, వ్యవసాయం, ఉపాధి రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యాలని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి, ఆధ్వర్యంలో దావోస్ లో 1.80 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు చేసుకొని వచ్చామని తెలిపారు. వ్యవసాయం, పరిశ్రమలు, మౌలిక సదుపాయాల రంగాల్లో ప్రపంచంలో అభివృద్ధి చెందిన దేశాలతో తెలంగాణ రాష్ట్రం పోటీ పడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ ప్రకాష్ రెడ్డి, ఎన్పీడీసీఎల్ సిఎండి కర్నాటి వరుణ్ రెడ్డిజిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ జిల్లా ఎస్పీ కిరణ్ ఖరె తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ కమిషనర్ ను మర్యాద పూర్వకంగా కలిసిన కలెక్టర్



హనుమకొండ సూర్య ప్రతినిధి, జూన్ 17, మేజర్ న్యూస్ సూర్య: హనుమకొండ జిల్లా కలెక్టర్ గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన స్నేహ శబరీష్ మంగళవారం వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. హనుమకొండలోని వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలోని పోలీస్ కమిషనర్ ఛాంబర్ లో కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ను జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మర్యాద పూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు.

## ఘనంగా ఊకల్ సుబ్రహ్మణ్య స్వామి షష్ఠి వేడుకలు

### పుట్టలో పాలుపోసి మొక్కులు చెల్లించుకున్న భక్తులు

గీసుగొండ జూన్ 17 మేజర్ న్యూస్ (సూర్య)జిల్లాలోనే ప్రసిద్ధమైన ఊకల్ హవేలీలోని శ్రీ నాగ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో షష్ఠి వేడుకలు ఘనంగా నిర్వహించారు.మంగళవారం స్వామి వారికి ఇష్టమైన రోజు కావడం తో ఆలయంలో ఆధ్యాత్మిక సందడి నెలకొంది.తెల్లవారుజాము నుంచే భక్తులు ఆలయాలకు చేరుకుని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి,అభిషేకాలు చేశారు.వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున ఆలయానికి చేరుకోవడంతో ఆలయ పరిసరాలు భక్తులతో నిండిపోయాయి.సుబ్రహ్మణ్య స్వామి దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ





కమిటీ ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు డాక్టర్ శ్రీమాన్ సముద్రాల సుదర్శనా చార్యులు మాట్లాడుతూ షష్ఠి పురస్కరించుకుని ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు,అర్చనలు చేసినట్లు తెలిపారు.రంగారెడ్డి జిల్లా సివిల్ సెషన్స్ కోర్టు జడ్జి ఎస్ బి శ్రీనివాసాచారి దంపతులు,ఎన్పీడీసీఎల్ ఎస్.ఈ క్వాలిటీ కంట్రోల్ డిపార్ట్మెంట్ సూపరింటెండెంట్ ఆఫ్ ఇంజనీర్ భీమనాదం శ్రీనివాస్ దంపతులు నాగేంద్రునికి ప్రత్యేక పూజలు చేశారని అన్నారు.ఉదయం 6గంటల నుండే భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని పుట్టలో పాలు పోసి పూజలు,అభిషేకాలు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో అర్చకులు ఎస్.శ్రీహర్ష ,ఆలయ చైర్మన్ బాబురావు,భక్తులు పాల్గొన్నారు.



## అమ్మ మాట అంగన్వాడి బాట

కాటారం, జూన్ 17, మేజర్ సూర్య న్యూస్: కాటారం మండలం దామరకుంట గ్రామంలో సిడిపిఓ రాధిక ఆదేశాల మేరకు ఐ సి డి ఎస్ సూపర్వైజర్ వీణ ఆధ్వర్యంలో అంగన్వాడి ఉపాధ్యాయులు మంగళవారం అమ్మ మాట -అంగన్వాడి బాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ వీణ మాట్లాడుతూ మూడు సంవత్స రాలు నిండిన పిల్లలను అంగన్వాడి లో చేర్పించాలని కోరారు. అంగన్వాడి సెంటర్లలో నర్సరీ, ఎల్కేజీ, యూకేజీ విద్యను అందిస్తున్నామని, అంగన్వాడీ కేంద్రాల్లో ఆటపాటలతో కూడిన విద్యా అందించడంతో పిల్లల్లో శారీరక అభివృద్ధితో పాటు మానసిక అభివృద్ధి పెరుగుతుందన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో నిర్వహించే కార్యక్రమాల ద్వారా ప్రత్యక్ష అనుభవాల ద్వారా చిన్నారులు నేర్చుకుంటారన్నారు. చిన్నారులకు అంగన్వాడీ కేంద్రాల్లో యూనిఫామ్స్, ప్రీస్కూల్ బుక్స్ ఇవ్వడం జరుగుతుందన్నారు. పిల్లలందరికీ సామూహిక అక్షరాభ్యాసం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ప్రైమరీ స్కూల్ ఉపాధ్యాయులు రాజయ్య, అంగన్వాడీ టీచర్లు వి సుజాత, బి జయలక్ష్మి, ఆర్ వసుమతి, టి త్రివేణి, ఏ కౌసల్య, ఆయాలు ఎం మంజుల, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే రేవూరికి కృతజ్ఞతలు

### కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తా

### తెలంగాణ స్టేట్ పొల్యూషన్ కంట్రోల్ అప్పిలేట్ అథారిటీ మెంబర్ - ప్రో.గాదె దయాకర్



గీసుగొండ జూన్ 17 మేజర్ న్యూస్ (సూర్య): ఇటీవలే నూతనంగా నియమితులైన తెలంగాణ స్టేట్ పొల్యూషన్ కంట్రోల్ అప్పిలేట్ అథారిటీ మెంబర్ ప్రో.గాదె దయాకర్ మంగళవారం పరకాల శాస నసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డిని హనుమకొండలోని భవన్ నగర్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.అనంతరం పూల బొకే అందజేసి,శాలువా కప్పి సన్మానించారు.తన నియామకానికి సహకరించినందుకు ఎమ్మెల్యేకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తానన్నారు. పరకాల నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని,పార్టీ చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజల్లోకి వెళ్లేలా చూస్తానని చెప్పారు.

# ఉప ముఖ్యమంత్రి కి ఘన స్వాగతం పలికిన పార్టీ శ్రేణులు

### భారీ మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించిన కార్యకర్తలు

భూపాలపల్లి సూర్య ప్రతినిధి జూన్ 17 మేజర్ న్యూస్: మంగళవారం భూపాలపల్లి జిల్లాలో వివిధ అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం శంకుస్థాపనల కోసం జిల్లాకు వచ్చిన ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబు ఎంపీ కడియం కావ్యలకు పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. మొదట రేగొండ మండలం చెన్నాపూర్ లో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న అనంతరం భూపాలపల్లికి పయనం కాగా మోరంచపల్లి గ్రామం నుండి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆధ్వర్యంలో భారీ మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించి ఘన స్వాగతం





పలికారు.



# గిరిజన వాసులకు మంత్రి సీతక్క భరోసా

### కె కె గూడెం వాసులు దాడులకు పాల్పడవద్దు, శాంతియుతంగా పోరాటం చేపట్టాలని తెలిపిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు

ఏటూరునాగారం జూన్  మేజర్ న్యూస్ సూర్య: రాష్ట్ర మంత్రివర్యులు ధనసరి అనసూయ సీతక్క, జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్  ఆదేశాల మేరకు,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిటమట రఘు ఆధ్వర్యంలో మంగళవారం రోజున ఏటూరునాగారం మండలం, శంకరాజుపల్లి కే కే గూడెం వాసులను కలిసిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిటమట రఘు మాట్లాడుతూ అటవీ శాఖ, పోలీస్ శాఖ, కే కే గూడెం వాసులకు నిన్న జరిగిన దాడి ఘటన పై స్పందించి మంత్రి సీతక్క  దృష్టికి తీసుకెళ్లామని మంత్రి





సీతక్క  సంబందిత పై అధికారుల ద్రుష్టి కి తీసుకెళ్తున్నారని తప్పకుండ న్యాయం చేస్తారని హామీ ఇవ్వడం జరిగిందని, దాడులకు పాల్పడకూడదని, శాంతియుతంగా పోరాటం చేపట్టాలని తప్పకుండా ఇంటి స్థలాలు ఇప్పించే విధంగా మంత్రి సీతక్క చూస్తారని తెలిపారు.ఏదైనా సమస్య ఉంటే శాంతియుతంగా మాట్లాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న, జిల్లా కార్యదర్శి గుడ్ల దేవేందర్,జిల్లా, మండల, గ్రామ నాయకులు, మహిళలు, యువజన నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, మాజీ ప్రజప్రతినిధులు,కార్యకర్తలు కాంగ్రెస్ అభిమానులు పాల్గొన్నారు.

# ఆదివాసులలకు అండగా ఉంటాం: బడే నాగజ్యోతి

### బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ జెడ్పీ చైర్పర్సన్

ఏటూరునాగారం. జూన్ 17.మేజర్ న్యూస్ సూర్య: అడవిపై ఆధారపడి జీవి స్తున్న ఆదివాసులకు ఇల్లు నిర్మించి సదుపాయాలు కల్పించాల్సిన ప్రభుత్వం నిర్ధాక్షిణ్యంగా ఇక్కడి నుంచి వెళ్లిపొమ్మంటే ఎలా అని బీఆర్ఎస్  పార్టీ ములుగు నియోజకవర్గం ఇంచార్జి మాజీ జెడ్పి చైర్ పర్సన్  బడే నాగజ్యోతి ప్రశ్నించారు. ఏటూరునాగారం మండలంలోని రొయ్యూరు సమీపంలోని ఆది వాసులు వేసుకున్న గుడిసెలను అటవీశాఖ అధికారులు కూల్చివేసే ప్రయత్నం చేయడంపై నాగజ్యోతి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం సంబందిత ఆదివాసీ కుటుంబాలను ఆమె పరామర్శించి ధైర్యం కల్పించారు. ఈ సందర్భంగా బడే నాగజ్యోతి గారు  మాట్లాడుతూ అడవి పై ఆధారపడి జీవించే ఆదివాసులను అధికారులు ఇబ్బంది పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇండ్లలో ఉండగానే అటవీశాఖ అధికారులు యంత్రాలతో కూల్చివేసేప్రయత్నం చేశారని ఆరోపించారు. ఆదివాసీలను ఇబ్బంది పెట్టే ప్రయత్నాలు చేస్తున్నారని మండిపడ్డారు. ఎన్నికల సమయంలో ఓట్లు



దండుకునేందుకు ఇచ్చిన హామీలు మర్చిపోయారా అంటూ మంత్రి సీతక్కను ప్రశ్నించారు.జీవించి హక్కును అధికారులు కాలరాస్తున్నారని ఆదివాసులు జీవించకూడదా అంటూ ప్రశ్నించారు. అటవీశాఖ అధికారులు ఇలాంటి



చర్యలు పునరావృతం చేస్తే ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఆదివాసులకు తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ కూనూరు అశోక్ , మండల కమిటీ అధ్యక్షుడు గడదాసు సునీల్ కుమార్, నాయకులు తుమ్మ మల్లారెడ్డి, ఖాజా పాషా, దున్నపునేని కిరణ్, కాళ్ళ రామకృష్ణ, కుమ్మరి చంద్రబాబు, ఆదివాసీలు, తదితరులు పాల్గొన్నారు.



## పెట్రోల్ బంక్ నిర్మాణ స్థలాన్ని పరిశీలించిన

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్



రఘునాథ పల్లి, జూన్ 17, మేజర్ న్యూస్ సూర్య: జనగామ జిల్లా రఘునాథపల్లి మండల కేంద్రంలోని ఖిలాశాపూర్ క్రాస్ రోడ్డు వద్ద చాకలి ఐలమ్మ జిల్లా సమాఖ్య, స్వయంకృషి దివ్యాంగుల మండల సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న పెట్రోల్ బంక్ నిర్మాణ స్థలాన్ని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారిణి వసంత, తాసిల్దార్ మోసిన్, డిపిఎం రాజేంద్రప్రసాద్ లతో కలిసి మంగళవారం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 12 గుంటల స్థలంలో పెట్రోల్ బంకు నిర్మాణం కొరకు భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (బిపిసిఎల్) నుండి అనుమతి లభించిందని, సుమారు 70 లక్షలతో నిర్మించనున్న ఈ పెట్రోల్ బంక్ నిర్మాణంతో మహిళా సమాఖ్య అభివృద్ధి పథంలో కొనసాగాలని ఆకాంక్షిస్తున్నామన్నారు.

## రైతు భరోసా నిధులు జమ

### రైతన్నకి భరోసా కల్పించిన ప్రభుత్వం

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



జనగామ అర్బన్, జూన్ 17, మేజర్ న్యూస్ సూర్య: చిన్న, సన్నకారు రైతులకు పెట్టుబడి భారం తగ్గించి, వ్యవసాయ ఉత్పాదకతను మెరుగు పరిచేందుకు ప్రభుత్వంరైతు భరోసా పథకం లో భాగంగా పంట పెట్టుబడి సాయంఅందిస్తున్న దని, ఇందులో భాగంగా వానాకాలం 2025 కి సంబంధించి పంట పెట్టుబడి సాయం క్రింద జిల్లాలో ఇప్పటివరకు 1లక్ష 35 వేల 602 మంది రైతులకి 106.08 కోట్ల నిధులు నేరుగా వారి బ్యాంకు ఖాతాలో జమ చేయడం జరిగిందని జిల్లా ₹కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు జనగామ జిల్లాలో 1 లక్ష 98వేల72 మంది రైతులకి గాను 240.22 కోట్ల నిధులు విడుదల చేయాల్సి ఉండగా 1,83,907 232.83కోట్లు మంది రైతుల బ్యాంకు ఖాతా వివరాలను వ్యవసాయ విస్తరణ అధికారులు ఇప్పటికే రైతు భరోసా పోర్టల్ నందు పొందు పరచడం జరిగిందన్నారు. అందులో 1,66,264 మంది రైతులకి గాను 176.83 కోట్లు నగదు బదిలీ కొరకు ట్రెజరి నందు రాష్ట్ర ప్రభుత్వం బిల్స్ రూపం లో సబ్మిట్ చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఇప్పటి వరకు 1,35,602 మంది రైతులకి 106.08 కోట్లు రైతు భరోసా నిధులు జమ అయ్యాయని, మిగతా వారికి కూడా అతి త్వరగా వారి ఖాతా లో జమ అవుతాయన్నారు. కాగా ఇచ్చిన మాటకి కట్టుబడి ప్రభుత్వం పెట్టుబడి సాయాన్ని అందించినందుకు జిల్లా రైతాంగం హర్షం వ్యక్తం చేస్తోంది.

## టాస్క్ రీజినల్ సెంటర్ లో శిక్షణ పొందిన

# నిరుద్యోగ యువతకు జాబ్ మేళా

### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్



ములుగు, సూర్యప్రతినిధి జూన్ 17 (మేజర్ న్యూస్): ములుగు జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులు జిల్లా కేంద్రం లోని టాస్క్ రీజినల్ సెంటర్ లో టెక్నికల్, నాన్ టెక్నికల్ కోర్సులలో శిక్షణ పొందిన ఎస్ ఎస్ సి, ఇంటర్మీడియట్, డిప్లొమా, డిగ్రీ, ఇంజనీరింగ్, పి.జి. విద్యార్థులకు, ప్రైవేటు రంగములో ఉద్యోగ అవకాశాలు కల్పించుటకు ఈనెల 19న గురువారం ఉదయం. 10గంటలకు జిల్లా కేంద్రంలోని టాస్క్ రీజినల్ సెంటర్ కార్యాలయంలో నందు జాబ్ మేళా (ఎంపిక కార్యక్రమము) నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంలో టాస్క్ రీజినల్ సెంటర్ ను ఏర్పాటు చేసి నిరుద్యోగ యువతలో ప్రతిభ నైపుణ్యాలు పెంపొందించడానికి టాస్క్ ద్వారా శిక్షణ ఇవ్వడం జరిగిందని, శిక్షణ పొందిన నిరుద్యోగ యువతకు హైదరాబాద్, ములుగు, వరంగల్ లలోని సాబిక్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్, సిఎఎస్ ఎస్ 4 యుటాటా స్ట్రీవ్, జస్టియల్, జహ్నవి కమ్యూనికేషన్, హెచ్ డి బి ఫైనానెన్స్, షాన్ముక్ బయో ఆర్గానిక్స్, ముథూట్ మైక్రోఫిన్ లిమిటెడ్, శ్రీరామ్ ఫైనాన్స్, పేటీఎం ఆదిత్య ఆర్గానిక్ ఈసిఓ టెక్నాలజీ, ఎస్ ఎస్ ఎస్ వి సొల్యూషన్స్, కేపిఆర్ డెవలపర్ల కంపెనీ లలో ట్రైనీ, ప్రాసెస్ అసోసియేట్, హెచ్ఆర్ రోల్స్, ట్రైనీలు, బిడిఇ, ప్లేస్మెంట్ మేనేజర్, నాన్ వాయిస్ ప్రాసెస్, సాఫ్ట్వేర్ డెవలపర్, డిజిటల్ మీడియా ఎగ్జిక్యూటివ్స్, అసిస్టెంట్ ఎలక్ట్రీషియన్, కాల్ సెంటర్ ఎగ్జిక్యూ టివ్, ఫుడ్ అండ్ పానీయాలు స్టీవార్డ్, ఫ్రంట్ ఆఫీస్ ఎగ్జిక్యూటివ్ మరియు బిడిఇ, టెలి సేల్స్, హెచ్ఆర్ రిక్రూటర్లు బిజినెస్ డెవలప్మెంట్ ఎగ్జిక్యూటివ్స్, సేల్స్ ఆఫీసర్లు, టెలి-మార్కెటింగ్ ఆఫీసర్లు, ఫీల్ సేల్స్ ఆఫీసర్లు, సేల్స్ ఎగ్జిక్యూటివ్బిజినెస్ డెవలప్మెంట్ ఎగ్జిక్యూటివ్, సేల్స్ ఎగ్జిక్యూటివ్ అడ్మిన్ ఎగ్జిక్యూటివ్, ఫీల్ సేల్స్ ఎగ్జిక్యూటివ్స్, సేల్స్ ఎగ్జిక్యూటివ్, గ్రూప్ లీడర్, టీమ్ లీడర్, ట్రైనీ, అసోసియేట్, టెలి-కాలర్లు, మార్కెటింగ్ మేనేజర్లు, బిజినెస్ డెవలప్మెంట్ ఎగ్జిక్యూటివ్ఖాళీలను భర్తీ చేస్తున్నట్లు కంపెనీ ప్రతినిధులు కలెక్టర్ కు తెలియజేసినారు. ఈ జాబ్ మేళా అవకా శాన్ని జిల్లా కేంద్రంలోని టాస్క్ రీజినల్ సెంటర్ లో టెక్నికల్, నాన్ టెక్నికల్ కోర్సులలో శిక్షణ పొందిన ములుగు జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువ కులు సద్వినియోగం చేసుకొని వారి యొక్క కుటుంబానికి తోడ్పాటుగా ఉండి సమాజంలో ఒక గౌరవప్రదంగా గుర్తింపుతో జీవించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు. ఇతర సమాచారం కొరకు ములుగు టాస్క్ సెంటర్ కోఆర్డినేటర్ మురళి సెల్ నెంబర్. 96184 49360 ను సంప్రదించాలని తెలిపారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో

# రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలవాలి

### ప్రత్యేక దృష్టి సారించి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలలో పురోగతి సాధించాలి

### లబ్ధిదారులకు సహకరిస్తూ లబ్ధిదారుల పక్షపాతిగా ఉండాలి

### మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి

జనగామ అర్బన్, జూన్ 17, మేజర్ న్యూస్ సూర్య: రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఫ్లాగ్ షిప్ కార్యక్రమం ఇందిరమ్మ ఇండ్లు అని, నియోజక వర్గానికి కేటాయించిన 3,500 ఇందిరమ్మ ఇండ్ల లక్ష్యాలను సాధించేందుకు నిరంతరం కృషిచేయాలని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి అధికారులకు సూచించారు. మంగళవారంజనగామ కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల ప్రగతిపై జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, అదనపు కలెక్టర్లు పింకేశ్ కుమార్ , రోహిత్ సింగ్ లతో కలిసి సంబంధిత అధికారులతో ఎమ్మెల్యే కడియం శ్రీహరి సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కొరకు తొలుత పైలెట్ ప్రాజెక్టు కింద చేపట్టిన 274 ఇండ్ల ప్రగతిని సమీక్షించారు.అలాగే రెండవ విడతగా ఐదు మండలాలలో 2212 ఇండ్లకు మంజూరు పత్రాలు అందజేయగా 1029 ఇండ్లకు మార్కింగ్ ఇవ్వడం జరిగిందన్నారు.ఇండ్ల నిర్మాణాలలో అధికారులు లబ్దిదారుని కి అండగా ఉంటూ వెన్నంటి ప్రోత్సహించాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల ప్రగతిలో స్టేషన్ ఘనపూర్ నియోజక వర్గాన్ని రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిపేందుకు కృషి చేస్తున్నామని అన్నారు.వర్షాలను దృష్టిలో ఉంచుకొని ఇండ్ల నిర్మాణాలను వేగవంతం చేయిస్తామని, అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ చేస్తూ నిర్మాణాలలో వచ్చే సమస్యలను వెను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. లబ్దిదారులతో నేరుగా మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలు తెలియజేస్తూ సాధ్యమైనంత వరకు ఇంటి నిర్మాణం చేపట్టే విధంగా సహకరించాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని ఇది రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని తెలిపారు. ప్రతి రోజు ఉదయం , సాయంత్రం గ్రామాలలోని గ్రామ పంచాయతీ లో సమావేశాలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ప్రగతి సాధించని ఇండ్ల పురోగతి పై దృష్టి పెట్టి, కొంత సమయం ఇస్తూ, అవసరమైతే సమస్యలు పరిష్కరించే దిశగా కృషి చేయాలని అన్నారు. వర్షాలను దృష్టిలో ఉంచుకుని ఇల్లు త్వరితగతిన నిర్మించుకునే విధంగా లబ్దిదారులను ప్రోత్సహించాలని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసే లబ్ధిదారులకు జాప్యం లేకుండా వెంట వెంటనే బిల్లులు చెల్లించాలని సూచించారు. ఆర్థికంగా వెనకబడిన వారిని గుర్తించి వారికీ మహిళా సంఘాలు, బ్యాంకు లింకేజీ ద్వారా రుణాలు ఇప్పించే ప్రయత్నం చేయాలని అన్నారు. ఈ నెల 25న మళ్ళీ మీటింగ్ ఉంటుందని అప్పటిలోగా క్షేత్రస్థాయిలో సమస్యలు పరిష్కరించాలని తెలిపారు. సమావేశంలో స్టేషన్ ఘనపూర్ ఆర్డీఓ డిఎస్. వెంకన్న, డిప్యూటీ కలెక్టర్ లు సుహాసిని, హనుమంత నాయక్, హౌసింగ్ పిడి మాత్రు నాయక్, డిఈ చంద్ర శేఖర్, హౌసింగ్ ఏఈలు ఎంపిడివోలు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# సింగరేణి సంస్థలు మరింత బలోపేతం చేస్తాం

### మారిన మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా సింగరేణి ఎదగాలి

### సింగరేణి ప్రాంత ప్రజలకు, రాష్ట్ర ప్రభుత్వానికి మేలు జరగాలి

### బొగ్గుతోపాటు ఇతర మైనింగ్ రంగాల్లో విస్తరించాలి

### రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

### కే టికె 2 పరిశీలన జిఎం కార్యాలయంలో సమీక్ష



భూపాలపల్లి సూర్య ప్రతినిధి జూన్ 17 మేజర్ న్యూస్: సింగరేణి సంస్థను బలోపేతం చేయడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కతెలిపారు భూపాలపల్లి పర్యటనకు వచ్చిన ఆయన మంగళవారం కెటికె 2 నుపరిశీలించారు. అనతరం జిఎం కార్యాలయంలో సమీక్ష నిర్వహిం చారు. ఈసందర్భంగా ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ మారిన మార్కెట్ పరిస్థితిలకు అనుగుణంగా సింగరేణి ఎదగాలని సూచించారు.బొగ్గుతోపాటు ఇతర మైనింగ్ రంగాల్లోకి విస్తరించాలని సూచించారు.45 వేలకు పైబడిన ఉద్యోగులు ఉన్న రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థ, భవిష్యత్తు తరాలకు ఉపాధిని అందించే సింగరేణి బలోపేతం కావడమే ప్రభుత్వ లక్ష్యమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు.సింగరేణి లాభాల్లో ఉండి సంస్థ ఉద్యో గులకు, సింగరేణి ప్రాంత ప్రజలకు, రాష్ట్ర ప్రభుత్వానికి మేలు జరగాలన్నది ప్రభుత్వ ప్రధాన ఆలోచన అని డిప్యూటీ సిఎం తెలిపారు.గతంలో బొగ్గు రంగంలో సింగరేణి, కోల్ ఇండియాలది ఏకచత్రాధిపత్యం కానీ ఇటీవల ప్రపంచ వ్యాప్తంగా బొగ్గు రంగంలో వచ్చిన మార్పుల నేపథ్యంలో మార్కెట్లో పోటీకి తట్టుకొని సింగరేణి నిలబడాల్సిన అవసరం ఉందని అభిప్రాయ పడ్డారు. ప్రైవేట్ కంపెనీల బొగ్గు ఉత్పత్తి వ్యయం, ఆ కంపెనీలు బహిరంగ మార్కెట్లో బొగ్గు ఏ ధరకు అమ్ముతున్నాయి, సింగరేణిలో బొగ్గు ఉత్పత్తి వ్యయం, బహిరంగ మార్కెట్లో సింగరేణి బొగ్గుకు ఉన్న ధర ఎప్పటికప్పుడు అధికారులు, సిబ్బంది పోల్చుకోవాలని డిప్యూటీ సీఎం సూచించారు. ఈ ఉత్పత్తి వ్యయం, మార్కెట్లో బొగ్గు ధరలకు సంబంధించిన వివరాలను సింగరేణి కార్మికులకు అవగాహన కలిగేలా మైన్స్ వద్ద బోర్డులు ఏర్పాటు చేయాలని, సింగరేణి కార్మికులు, అధికారులకు అవగాహన కల్పించాలని డిప్యూటీ సీఎం సూచించారు.ఇదంతా ఒక భాగమైతే మైనింగ్ రంగంలో 136 సంవత్సరాల అనుభవం ఉన్న సింగరేణి కంపెనీ బొగ్గుతోపాటు ఇతర మైనింగ్ కార్యకలాపాలపై దృష్టి పెట్టి లాభాలు ఆర్జించే ఆలోచన చేయాలని డిప్యూటీ తెలిపారు. ప్రపంచంలో ఉన్న క్రిటికల్ మినరల్స్ ఏమిటి , వాటికి ఉన్న డిమాండ్ ఎంత అన్న అంశాలపై అధ్యయనం చేసేందుకు కన్సల్టెంట్స్ ను నియమించుకోవాలని డిప్యూటీ సీఎం సూచించారు. భవిష్యత్తు గురించి ఆలోచన చేయకపోతే ముందు తరాలకు నష్టం చేసినట్లు అవుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. సింగరేణిలో పూర్తిగా వ్యాపారమే కాదు మాన వీయ కోణం కూడా ఉండాలని తెలిపారు. సింగరేణి మైన్ కార్యకలాపాలు జరిగే ప్రాంతం మొత్తం వరకు అక్కడి ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకోవాలని ఆదేశించారు. భూపాలపల్లి నియోజకవర్గంలో దుబ్బపల్లి పరశురాం పల్లి రెండు గ్రామాలు ప్రభావితం అవుతున్నాయని స్థానికులు తెలిపారని, ఈ అంశంపై విచారణ చేయాలని, సింగరేణి మైన్స్ కోసం భూమి కోల్పోయిన వారికి ఉద్యోగాలు ఇవ్వాల్సిన జాబితా పై విచారించాలని అర్హుల జాబితా పంపాలని అధికారులను ఆదేశించారు. సింగరేణి కార్మికుల సంక్షేమం కోసం కోటి రూపాయల ప్రమాద బీమా సౌకర్యం ఇటీవల కల్పించామని సింగరేణిలోని శాశ్వత ఉద్యోగులకే కాదు కాంట్రాక్టు కార్మికులకు కూడా బోనస్ చెల్లిస్తున్న విషయాన్ని సమావేశంలో చర్చించారు. సమీక్ష సమావేశంలో రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ, సింగరేణి సిఎండి బలరాం నాయక్, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, సింగరేణి డైరెక్టర్ పా గౌతమ్ సింగరేణి జిఎం ఏనుగు రాజేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ లబ్ధిదారులు మొదటి దశలో పనులు ప్రారంభించాలి

### అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, 17మేజర్ న్యూస్ (సూర్య): ఇంది రమ్మ లబ్ధిదారులు మొదటి దశలో పనులు ప్రారంభించాలని అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో ఆదేశించారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పై మున్సిపల్ కమిషన ర్లు, హౌసింగ్, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, డిఆర్డిఏ సంబంధిత అధికారులతో కలిసి అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో,కలెక్టరేట్ మొదటి అంతస్తులోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరం నుండి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం పథకం ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇప్పటికే ప్రొసిడింగ్ కాపీలను జారీ చేయడం జరిగిందని గ్రౌండింగ్ అయిన లబ్ధిదారులకు వెంటనే ముగ్గు పోసి మొదటి దశ పనులను ప్రారంభించాలని ఆయన ఆదేశించారు.పట్టణ ప్రాంతాల్లోని వార్డులలో ప్రత్యేక అధికారులు అసిస్టెంట్ ఇంజనీర్లు వేగంగా రౌండింగ్ చేసి నిర్మాణ పనులను వేగవంతం చేయాలని అన్నారు.నిర్మాణానికి కావలసిన అన్ని సౌకర్యాలు ప్రభుత్వము నుండి కల్పించినందున, అందుకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు స్వయం సహాయక బృందాలలో సభ్యురాలుగా ఉన్న వారి ఆర్థిక స్తోమతను బట్టి వారికి బ్యాంకు లింకేజీల ద్వారా ఇంటి నిర్మాణం కోసం రుణాలు మంజూరు చేయాలని ఇప్పటికే ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం స్పోర్ట్స్ స్కూల్ ఆఫ్ తెలంగాణ స్కూళ్లలో అడ్మిషన్ కి సంబంధించి వాల్ పోస్టర్ను అదనపు ఆవిష్కరించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జెడ్పీ సీఈవో పురుషోత్తం, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, డిపిఓ హరిప్రసాద్, హౌసింగ్ పీడీ రాజయ్య, జిల్లా స్పోర్ట్స్ అధికారి జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.



## జిల్లాలో 1లక్ష 29 వేల 542 మంది రైతుల ఖాతాల్లో రూ. 94 .16 కోట్ల రైతు భరోసా నిధులు జమ

### కలెక్టర్ డాక్టర్ సత్య శారద




వరంగల్, జూన్ 17, మేజర్ న్యూస్ సూర్య: చిన్న, సన్నకారు రైతులకు పెట్టుబడి భారం తగ్గించి, వ్యవసాయ ఉత్పాదకతను మెరుగు పరిచేందుకు ప్రభుత్వంరైతు భరోసా పథకం లో భాగంగా పంట పెట్టుబడి సాయంఅంద జేస్తుందని,ఇందులో భాగంగా వానాకాలం 2025 కి సంబందించి పంట పెట్టుబడి సాయం క్రింద జిల్లాలో 1లక్ష 29 వేల 542 మంది రైతు ఖాతాల్లో 94 కోట్ల 16 రూపాయలు రైతు భరోసా నిధులు నేరుగా వారి బ్యాంకు ఖాతాలలో జమ చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద నేడొక ప్రకటన లో తెలిపారు జిల్లాలో 1,65, 109 మంది రైతులకు 166 కోట్ల 33 లక్షల రూపాయల నిధులు విడుదల చేయుటకు గాను రైతుల బ్యాంకు ఖాతా వివరాలను వ్యవసాయ విస్తరణ అధికారులు ఇప్పటికే రైతు భరోసా పోర్టల్ నందు పొందు పరచడం జరిగిందని తెలిపారు.మంగళవారం సాయంత్రం నాటికి లక్ష 29 వేల 542 మంది రైతు ఖాతాల్లో 94 కోట్ల 16 లక్షల రూపాయలుజమ చేయడం జరిగిందని,మిగతా రైతులకు పంట పెట్టుబడి సాయం కింద ప్రభుత్వం రైతు భరోసా నిధులను వారి వారి ఖాతాలలో జమ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. పెట్టుబడి భారం తగ్గించి, వ్యవసాయ ఉత్పాదకతను పెంపొందించేందుకు రైతు భరోసా ఉప యుక్తంగా నిలుస్తుందని కలెక్టర్ తెలిపారు. కాగా ఇచ్చిన హామీ మేరకు వానాకాలం సాగు ప్రారంభానికి ముందే ప్రభుత్వం రైతు భరోసా నిధులు అందించడం పట్ల రైతుల్లో హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి.

## పోలీస్ కీర్తి ప్రతిష్టలకు భంగం కలిగించే విధంగా వ్యవహరించవద్దు

### వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్




హనుమకొండ సూర్య ప్రతినిధి, జూన్ 17, మేజర్ న్యూస్ సూర్య: పోలీస్ కీర్తి ప్రతిష్టలకు భంగం కలిగించే రీతిలో వ్యవహరించవద్దని పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ పోలీస్ అధికారులకు సూచించారు. హన్మకొండ, సుబేదారి, ఏనుమాముల పోలీస్ స్టేషన్లతో పాటు సిసిస్, టాస్క్ ఫోర్స్, యాంటీ డ్రగ్స్ విభాగాల్లో నూతన ఇన్స్ స్పెక్టర్లుగా బాధ్యతలు చేపట్టిన శివకుమార్, రంజిత్, రాఘవేందర్, సత్యనారాయణ, సతీష్ లు వరంగల్ పోలీస్ కమిషనర్ ను మర్యాద పూర్వకంగా కలుసుకొని మొక్కలను అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ అప్పగించిన పనులను సమర్థ వంతంగా పని చేయడంతో పాటు పోలీసులకు వద్దకు వెళ్తే న్యాయం జరుగుతుందని నమ్మకాన్ని పెంచాలని సీపీ తెలిపారు.



# అర్హులకే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి

**అనర్హులను జాబితా నుండి తొలగించాలి**

**ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలి**

**రేషన్ కార్డు లబ్ధిదారుల ఎంపిక త్వరిత గతిన పూర్తి చేయాలి**

**జిల్లా అభివృద్ధిలో అధికారుల పాత్ర కీలకం**

**రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**



భూపాలపల్లి సూర్య ప్రతినిధి జూన్ 17 మేజర్ న్యూస్ సూర్య:అర్హులకే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని అనర్హులను జాబితా నుండి తొలగించాలని ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలి జిల్లా అభివృద్ధిలో అధికారుల పాత్ర కీలకమని రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు అన్నారు.మంగళవారం ఐడి ఓసీ కార్యాలయంలోని సమావేశ మందిరంలో స్థానిక శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు,జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ట్రేడ్ ప్రమోషన్ చైర్మన్ ఐతా ప్రకాష్ రెడ్డి తో కలిసి జిల్లా స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ జిల్లా అభివృద్ధిలో అధికారుల పాత్ర కీలకమని ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు చేరే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మక గా చేపట్టిన ఇందిర ఇల్లు అర్హులైన





నిరుపేదలకు చెందాలని పూర్తిస్థాయిలో అధికారులు విచారణ జరిపి అనర్హులను గుర్తించి తొలగించాలని అన్నారు.తొందరపడి తప్పులు చేయొద్దని, రేషన్ కార్డుల జారీ చేసేందుకు విచారణ ప్రక్రియను వేగవంతం చేయాలని రాష్ట్ర ఐటి, పరిశ్రమ ల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు.సన్న బియ్యం పంపిణీలో క్వాలిటీ, క్వాన్టిటీ ఉండాలని, నిరంతరం పర్యవేక్షణ చేయాలని సూచించారు. అక్రమాలకు పాల్పడితే ఎలాంటి పైరవీలకు అవకాశం లేకుండా 6ఏ కేసు నమోదులు చేయాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల పై మాట్లాడుతూ మంత్రి, ఎమ్మెల్యే లు చెప్పినా పైరవీలకు అవకాశం లేకుండా నిరూపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని సూచించారు. భూ భారతి రెవెన్యూ సదస్సులు అన్ని గ్రామాల్లో నిర్వహించాలని తెలిపారు. ఎలాంటి దరఖాస్తులు ప్రజల నుండి వస్తున్నాయని అడిగి తెలుసుకున్నారు. ఖాళీగా ఉన్న చౌక దుకాణాలు భర్తీ చేయాలని సూచించారు. రాజీవ్ యువ వికాసం పథకంలో పాడి గేదెల యూనిట్లు ఏర్పాటుకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఈ సమావేశంలో ఎస్పి కిరణ్ ఖరే, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఆర్డిఓ రవి, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## కృషి వలుడికి ఘన నివాళులు

**మంత్రి పొన్నం ప్రభాకర్**

చెన్నారావుపేట, జూన్ 17, మేజర్ న్యూస్ సూర్య : ప్రముఖ సైన్స్ మెన్ కంచ కట్టయ్య మృతి తీరని లోటని సైన్స్ విప్లవానికి లోటు అని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్,ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ లు పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని పాపయ్యపేట గుడ్ షి ఫడ్ పాఠశాలలో కంచ కట్టయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కంచ కట్టయ్య జీవితం చాలా గొప్పదని గుండెకు సర్జరీ అయిన తర్వాత 46 సంవత్సరాలు ఒక స్టీల్ వల్వ్ తోని జీవించారంటే సైన్స్ చరిత్రలోనే గొప్ప విప్లవాని అన్నారు. మూఢనమ్మకాలను వద్దు సైన్సు ముద్దు అనే విధానంతో జీవించిన కట్టయ్య కు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ వర్కింగ్ చైర్మన్ ఓ బి సి వీరన్న యాదవ్, ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ సభ్యులు సుభాష్ మంత్రి, కంపాటి వీరయ్య, ఓయూ జేఏసీ నాయకులు కొంగల పాండు కురువ, కురుమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ వన్నాడి రమేష్, వెంకట్ నాయక్, మేకల శివ తో పాటు వివిధ జిల్లాల నాయకులు పాల్గొన్నారు.

## వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఇద్దరు ఇన్స్పెక్టర్ల బదిలీ

హనుమకొండ సూర్య ప్రతినిధి, జూన్ 17, మేజర్ న్యూస్ సూర్య: వరంగల్ పోలీస్ కమిషరేట్ పరిధిలో ఇద్దరు ఇన్స్ స్పెక్టర్లను బదిలీ చేస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఉత్తర్వులు జారీ చేశారు. బదిలీ అయిన వారిలో ప్రస్తుతం పాలకుర్తి సి. ఐ గా పనిచేస్తున్న జి. మహేందర్ రెడ్డి ని మహబూబాబాద్ ఇన్స్ స్పెక్టర్ గా బదిలీ కాగా, జానకిరాం రెడ్డి పాలకుర్తి సర్కిల్ ఇన్స్ స్పెక్టర్ గా బదిలీ అయ్యారు.

## భూ సమస్యల పరిష్కారానికే భూభారతి రెవెన్యూ సదస్సులు

**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

**హసన్ పర్తి మండలం సూదన్ పల్లి లో నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సులో పాల్గొన్న జిల్లా కలెక్టర్, అధికారులు**

హసన్ పర్తి, జూన్ 17, మేజర్ న్యూస్ సూర్య: రాష్ట్రంలో భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి చట్టాన్ని ప్రభుత్వం అమలు చేస్తుందని, భూ సమస్యలున్న వారు భూభారతి రెవెన్యూ సదస్సులలో దరఖాస్తు చేసుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలం సూదన్ పల్లి లోని ప్రభుత్వ పాఠశాల ఆవరణలో రెవెన్యూ అధికారులు భూభారతి రెవెన్యూ సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా సదస్సులో పాల్గొన్న రైతులు, స్థానికులతో కలెక్టర్ మాట్లాడుతూ ఎలాంటి భూ సమస్య ఉందని, కాస్తులో ఉన్నారా, సాదా బైనామాకు దరఖాస్తు చేశారా, భూములు అమ్మిన వారికి పాసుబుక్కులు ఉన్నాయా లేదా, భూములకు సంబంధించి ఎలాంటి ఆధారాలతో క్రయవిక్రయాలు చేశారు, తదితర భూ సమస్యలను గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ రెవెన్యూ సదస్సులో భూ సమస్యను గురించి దరఖాస్తు చేసుకున్నట్లయితే, తహసీల్దార్ సంబంధిత సమస్యపై విచారణ సాగిస్తారని రైతులు, స్థానికుల కు సూచించారు. రైతులు తమ భూ సమస్యను పేర్కొంటూ రెవెన్యూ సదస్సులలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. అదేవిధంగా స్థానికులు తమకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కలెక్టర్ ను కోరగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు అందుతాయని, ఇండ్ల కోసం దరఖాస్తులను అందజేయాలని సూచించారు. కార్యక్రమంలో నాయబ్ తహసీల్దార్ ఎండి. రహీం పాషా, ఆర్ఐ ఫాజిల్, గృహనిర్మాణ శాఖ అధికారులు రవీందర్, సిద్ధార్థ నాయక్, ఎంపీడీవో కరుణాకర్ రెడ్డి, సంబంధిత శాఖ అధికారులు, రైతులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.





# నా భూమిలో దౌర్జన్యంగా కనీలు నాటారు

### అధికారులు స్పందించి నాకు న్యాయం చేయాలి

### బాధిత రైతు గుండెల్లి కనకయ్య వేడుకోలు

స్టేషన్ ఘనపూర్(చిల్పూర్),జూన్17,మేజర్ న్యూస్(సూర్య):తాను 30 సంవత్సరాల క్రితం కొనుగోలు చేసిన వ్యవసాయ భూమిలో ఒక మహిళ దౌర్జన్యంగా కనీలునాటి ఆభూమి ఆమెదంటూ తనను బెదిరిస్తూ భయభ్రాంతులకు గురి చేస్తుందని జనగామ జిల్లా చిల్పూర్ మండలం రాజవరం గ్రామానికి చెందిన గుండెల్లి కనకయ్య మంగళవారం ఆవేదన వ్యక్తం



చేశారు.బాధితుని కథనం ప్రకారం 1994 లో గ్రామానికి చెందిన మారపల్లి లక్ష్మారెడ్డి భారతిలకు సంబంధించిన 63 సర్వే నెంబర్ లో గల 7 ఎకరాల 36 గుంటలు అలాగే సర్వే నెంబర్ 50 లో 4 గుంటల వ్యవసాయ భూమిని గుండెల్లి కనకయ్య కొనుగోలు చేయడం జరిగింది.కొనుగోలు చేసినప్పటి నుంచి ఇప్పటి వరకు తానే కాస్తులో ఉన్నాడు. బాధితుడు తనపరిస్థితి బాగోలేక అప్పట్లో ఆ భూమిని రిజిస్ట్రేషన్ చేయించుకోలేకపోయానని తెలిపారు .తనకు భూమి అమ్మిన మారపల్లి లక్ష్మారెడ్డిమృతి చెందగా అతని కుమారుడైన మారపల్లి విష్ణువర్ధన్ రెడ్డిని ఆ భూమిని తనకు రిజిస్ట్రేషన్ చేయమని అడుగగా 10 లక్షలు ఇస్తేనే రిజిస్ట్రేషన్ చేస్తానని డిమాండ్ చేయగా 4 లక్షలు ఇస్తానని అన్నప్పటికి అతను ససేమిరా ఒప్పుకోలేదని బాధితుడు తెలిపారు. ఈ లోగా కేసీఆర్ ప్రభుత్వం సాదాబైనామ మీద రిజిస్ట్రేషన్ చేస్తుండగా అప్పటి తహసిల్దార్ తన భూమివద్దకు వచ్చి విచారణ చేపట్టి (టి23020101016) నెంబర్ తో తనకు పాస్ బుక్ ఇవ్వడం



జరిగిందన్నారు.నాటి నుంచి తనకు రైతు బంధు వస్తుందని క్రాప్ లోను కూడా తీసుకోవడం జరిగిందని బాధిత రైతు తెలిపారు. కాజీపేట నివాసి ప్రస్తుతం హైదరాబాద్ లో నివాసముంటున్న మంద స్వరూప రాణి అనే మహిళ తన వ్యవసాయ భూమినివిష్ణువర్ధన్ రెడ్డి ఆమెకు విక్రయించడాని 2020 నుంచి తన భూమిపైకి వచ్చి తనతో గొడవకు దిగుతుందని బాధితుడు వాపోయారు.ఈ భూమి విషయంలో కోర్టులో కేసు నడుస్తుందని అయినా కూడా ఆ మహిళ మంగళవారం దౌర్జన్యంగా తన భూమిలో కనీలు నాటిందని అడ్డుకోడానికి వెళితే ఆమె కొంతమంది వ్యక్తులతో తమపై దాడికి దిగుతుందని బాధితుడు ఆవేదనవ్యక్తం చేశారు.సంబందిత అధికారులు వెంటనే స్పందించి ఆమెపై చర్యలు తీసుకొని  తనకు న్యాయం చేయాలని బాధితుడు వేడుకున్నారు.



# పోడు భూముల కోసం గిరిజన రైతుల పోరు

మొదటి పేజీ తరువాయి..

కంపార్ట్మెంట్ నెంబర్లో గత కొన్ని సంవత్సరాలుగా పాత తండాకు చెందిన గిరిజన రైతులు అటవీ భూమిని పోడు చేసుకుని వ్యవసాయం చేసుకుంటున్నారు.అయితే అదే కంపార్ట్మెంట్ నెంబర్ 1149లో గిరిజన పోడు రైతులు అటవీ భూమిని ఆక్రమించకుండా కంచె వేయడానికి మంగళవారం జెసిబి సహయంతో అటవీ అభివృద్ధి సంస్థ అధికారులు మరియు అటవీ అధికారులు సంయుక్తంగా కలిసి కందకం పనులను ప్రారంభించగా ఎన్నో సంవత్సరాల నుండి పోడు చేసుకుంటున్న భూములను లాక్కొని మా పొట్ట కొట్టదంటు గిరిజన మహిళలు,రైతులు జెసిబి వాహనాన్ని అడ్డగించి వాన ముందు కూర్చొని ఆందోళన చేశారు. ఈ విషయం తెలుసుకున్న స్థానిక ఎస్సై మురళీధర్ రాజ్ సంఘటన స్థలానికి చేరుకొని పోడు చేసుకునే రైతులు వారంలోపు భూమికి సంబంధించిన పత్రాలు,ఆధారాలు ఉంటే అటవీ అధికారులకు సమర్పిచాలని అప్పటి వరకు కంచె పనులను నిలిపివేస్తారని అటవీ అధికారుల సూచన మేరకు గిరిజన రైతులకు తెలియజేసి సమస్యను తాత్కాలికంగా పరిష్కరించారు. ఈ విషయంపై ఫారెస్ట్ డివిజనల్ మేనేజర్ మాధవిని వివరణ కోరగా ఇనుగుర్తి సౌత్ ఫారెస్ట్ బీట్ పరిధిలోని 1149



కంపార్ట్మెంట్ నెంబర్ లో పోడు చేసుకుంటున్న రైతులు సాగు చేసుకునే భూమి యొక్క ఆధారాలను అటవీ శాఖ కార్యాలయంలో సమర్పించాలని గతంలో పలు మార్లు నోటిసులు జారీ చేసినప్పటికీ రైతులు పట్టించుకోలేదని, కందకం తీయడానికి యంత్రాలతో రాగానే కంపార్ట్ నెంబర్, లాటిట్యూడ్,లాంగిట్యూడ్ లేని నకిలీ హక్కు పత్రాలను తీసుకోస్తున్నారని అన్నారు.ఇప్పటికైనా పోడు రైతులు వారంలోపు సరైన ధృవపత్రాలు సమర్పించాలని అన్నారు.







## పేద విద్యార్థికి మాజీ ఎంపిటిసి తోట జనార్ధన్ ఆర్థిక సహాయం

కాటారం, జూన్ 17, మేజర్ సూర్య న్యూస్: కాటారం మండల కేంద్రంలోని దుబ్బగూడెం  లో నిరుపేద కుటుంబానికి చెందిన గంట  జోష్న ఎంబిబిఎస్ లో సీటు సాధించింది. ఆర్థిక స్తోమత అడ్డురావడంతో జోష్నఇంటి వద్ద ఉండడానికే సిద్ధమైంది. ఈ విషయం గ్రామస్తులు మాజీ ఎంపిటిసి తోట జనార్ధన్ దృష్టికి తీసుకెళ్లడంతో  మంగళవారం కాటారం మాజీ ఎంపీటీసీ తోట జనార్ధన్,జోష్న కు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా తోట జనార్ధన్ మాట్లాడుతూ జోష్నకు అండగా నిలవాలని దృక్పథంతో ఈ సహాయం అందించామని తెలిపారు, భవిష్యత్తులో తన మద్దతుగా ఉంటానని ఆయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తోట బాపు, గంట శ్రావణ్, కొండ తిరుపతి, తదితరులు పాల్గొన్నారు...

## పొదుపుతో కుటుంబాలలో వెలుగు

### 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న జయశ్రీ గ్రామ సంఘం

### 1 కోటి 13 లక్షల 9 వేల ఒక  వంద లావాదేవీలు

### కేక్ కట్ చేసి సంబరాలు



నల్లబెల్లి, జూన్ 17 మేజర్ న్యూస్ సూర్య: నల్లబెల్లి జయ శ్రీ గ్రామ సంఘం 25 సంవత్సరాలుగా పూర్తి చేసుకున్న సందర్భంగా కేక్ కట్ చేసి అంగరంగ వైభవంగా సంబరాలు జరుపుకున్నారు. 1 కోటి 13 లక్షల 9 వేల 100 రూపాయలు ఇప్పటివరకు లావాదేవీలు జరగడం పట్ల అధికారుల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నల్లబెల్లి జయశ్రీ గ్రామ సంఘ మొదటి స్థానంలో ఉందని సంఘం అధ్యక్షురాలు ముత్యాల మౌనిక తెలిపారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షురాలు ముత్యాల మౌనిక, కార్యదర్శి ఎండి ఆసియా, ఉపాధ్యక్షులు బూర విజయ, సహాయ కార్యదర్శి అమరావతి, కోశాధికారి గాధగోని రాణి, ఎమ్మెస్ మాజీ అధ్యక్షులు భాగ్యలక్ష్మి, ఎమ్మెస్ మాజీ కార్యదర్శి అనూష, డి ఎం సంపత్, సి సి కవిత, వివో ఏ కె రవీందర్ వివో ఏ జిల్లా అధ్యక్షులు పి రమేష్, ఎస్ హెచ్ జి లీడర్స్ 35 సంఘాల సభ్యులు పాల్గొన్నారు



# ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులలో సత్వర న్యాయం

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ అర్బన్, జూన్ 17, మేజర్ న్యూస్ సూర్య: ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను వీలైనంత త్వరగా పరిష్కరించి బాధితులకు సత్వర న్యాయం అందించేందుకు జిల్లా యంత్రాంగం కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. మంగళవారం కలెక్టరెట్ లోని మినీ కాన్ఫరెన్స్ హల్ లో జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఎస్సీ, ఎస్టీలపై దాడులు, అత్యాచార ఘటనలకు సంబంధించిన జిల్లా స్థాయి నిఘా, పర్యవేక్షణ కమిటీ సమావేశం నిర్వహించారు. సమావేశానికి డీసీపీ రాజమహేంద్ర నాయక్ తో కలిసి కలెక్టర్, కమిటీ చైర్మన్ రిజ్వాన్ బాషా షేక్ హాజరైనారు. ముందుగా ఎస్సీ ,ఎస్టీ కేసుల గురించి, వాటి పరిష్కార తీరు పైన కమిటీ సభ్యులు చర్చించారు. అనంతరం కలెక్టర్‌ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, కేసులను త్వరగా పరిష్కరించడం తో పాటు వచ్చిన బడ్జెట్ ప్రకారం పెండింగ్ లేకుండ





బాధితులకు నష్ట పరిహారం చెల్లిస్తున్నామన్నారు. జిల్లా లో జరుగుతున్న సివిల్ రైట్స్ డే కార్యక్రమం లో కమిటీ సభ్యులను భాగస్వామ్యం చేయాలన్నారు. ఎస్సీసబ్ క్యాటగిరి బిల్ గురించి సివిల్ రైట్స్ డే కార్యక్రమంలో ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలన్నారు. ఈ నెల 15 నుండి వచ్చే నెల 15 వ తేదీ వరకు జిల్లా లో ఎంపిక చేసిన 9 గ్రామ పంచాయతీ లలో గిరిజనుల సమస్య ల పైన ప్రధానమంత్రి అభ జన్ భగీదారి అభయాన్ కార్యక్రమం జరుగుతుందని, ఇందులో ఆధార్ కార్డు, రేషన్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రం, కిసాన్ క్రెడిట్ కార్డు మొదలగు అవసరాలు ఉన్న గిరిజనులు దరఖాస్తులు ఇవ్వవచ్చని తెలిపారు. ఈ అంశాన్ని క్షేత్ర స్థాయి వరకు తీసుకువెళ్లాలని కలెక్టర్ కమిటీ సభ్యులకు సూచించారు .సమావేశం లో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని,ఏసీపీ లు,డి. ఎస్. డి. ఓ.విక్రమ్, డిపోఓ స్వరూప, జిల్లా మత్స్యశాఖ అధికారి రాణా ప్రతాప్, డి ఈ. ఓ భోజన్న, ఈ డి ఎస్సి కార్పొరేషన్ మాధవి లత, కమిటి మెంబెర్ లు ఉపేందర్, సత్యనారాయణ, కృష్ణ తదితరులు పాల్గొన్నారు

## సంక్షేమం,అభివృద్దే ప్రజా ప్రభుత్వ ధ్యేయం



కొత్తపల్లిగోరి (రేగొండ),జూన్ 17,మేజర్ న్యూస్ (సూర్య) : సంక్షేమం, అభివృద్దే ప్రజా ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. మంగళవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క,రాష్ట్ర పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, డీసీసీ అధ్యక్షుడు, ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి, వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు చేతుల మీదుగా కొత్తపల్లిగోరి మండలం చెన్నాపూర్ గ్రామంలో నూతనంగా రూ.140 లక్షలతో నిర్మించిన సబ్ స్టేషన్ ను ప్రారంభించారు. అనంతరం ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ... ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రజలపై ఒక్క రూపాయి భారం మోపకుండా వేల కోట్లతో సంక్షేమ పథకాలు తీసుకువస్తున్నామని అన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలు తీసుకురాబోతున్నట్లు తెలిపారు. రాష్ట్రానికి మేలు చేయాలన్న తలంపుతో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వం క్యాబినెట్ నిరంతరం కృషి చేస్తుందన్నారు.ప్రతి నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశామని అన్నారు. రూ.22,500 కోట్లు ఖర్చు చేసి 4.50 లక్షల మందికి ఇందిరమ్మ ఇల్లు నిర్మించబోతున్నామని తెలిపారు. యువతను ఆర్థికంగా ప్రోత్సహించేందుకు తొమ్మిది వేల కోట్లతో రాజీవ్ యువ వికాసం స్వయం ఉపాధి పథకాన్ని తీసుకువచ్చామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, జిల్లా,మండల కాంగ్రెస్ శ్రేణులు, అన్ని శాఖల అధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు

# త్వరగా పూర్తి చేసుకోవాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

### హసన్ పర్తి మండలం పెంబర్తిలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్

హసన్ పర్తి , జూన్ 17, మేజర్ న్యూస్ సూర్య: ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను లబ్ధిదారులు త్వరగా పూర్తి చేసుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ లబ్ధిదారులకు సూచించారు. మంగళవారం హనుమ కొండ హసన్ పర్తి మండలం పెంబర్తి గ్రామంలో పురోగతిలో ఉన్న ఇంది రమ్మ ఇండ్ల నిర్మాణాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన పలువురు లబ్ధిదారులు స్లాబ్ నిర్మాణాలు, రూఫ్ లెవెల్, బేస్మెంట్ లెవెల్ వరకు చేరుకున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు జిల్లా కలెక్టర్ పరిశీలించి లబ్ధిదారులను వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇండ్ల నిర్మాణ పనులను ఏ విధంగా చేయిస్తున్నారని, మేస్త్రీలు ఇంటి నిర్మాణానికి ఎంత తీసుకుంటున్నారు, నిర్మాణ పనులను ఎప్పటి వరకు పూర్తి చేస్తారని, ఇండ్ల నిర్మాణానికి సంబంధించి ఫోటో క్యాప్చర్ చేస్తున్నారా అని లబ్ధిదారులు స్వరూప, రజిత, నిర్మల, అరుణ, సమ్మక్క, మంజుల, సులోచన,





రాజేశ్వరిలను కలెక్టర్ వివరాలు అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు దశలవారీగా బిల్లులు అందుతాయని, లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసుకోవాలని పేర్కొన్నారు. కలెక్టర్ వెంట జిల్లా గృహనిర్మాణ శాఖ పిడి రవీందర్, డీఈ సిద్ధార్థ నాయక్, డిప్యూటీ తహసిల్దార్ రహీం పాషా, ఎంపీడీవో కరుణాకర్ రెడ్డి, సంబంధిత శాఖ అధికారులతో పాటు ఇందిరమ్మ ఇండ్ల కమిటీ ప్రతినిధులు, స్థానికులు పాల్గొన్నారు.





## సామాజిక వైద్యశాలలో విధులు ముగించుకొని ఇంటికి వెళ్లే క్రమంలో ప్రమాదం తలకు తీవ్ర గాయం కావడంతో ఆస్పత్రికి తరలించిన వైద్యులు

ఏటూరునాగారం. జూన్ 17 మేజర్ న్యూస్ సూర్య: ఏటూరు నాగారం మండల కేంద్రానికి చెందిన సోయం వరుణ్ 30 సంవత్సరాలు ఏటూరునాగారం సామాజిక వైద్యశాలలో ల్యాబ్ టెక్నీషియన్ గా విధులు నిర్వహిస్తున్న సోయం వరుణ్ కుమార్ నిన్న రాత్రి విధులు ముగించుకుని తన గ్రామమైన భూటారానికి వెళ్లే క్రమంలో తుపాకులగూడెం రోడ్డు పై రాత్రి 8 గంటలకు గుర్తు తెలియని వ్యక్తులు వరుణ్ ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టడంతో అరుణ్ తలకు తీవ్ర గాయాలయ్యాయి వరుణ్ స్థానిక వైద్యులు పరిశీలించి తలకు తీవ్ర గాయాలు కావడంతో ఎంజిఎంకు తరలించారు పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు. తలకు తీవ్ర గాయం కావడంతో సర్జరీ చేసే అవకాశం ఉందని వైద్యులు తెలిపారు.

## తీగారం లో అమ్మ మాట అంగన్వాడి బాట ర్యాలీ



జఫర్ గడ్, జూన్ 17 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని తీగారం గ్రామంలో మంగళవారం అంగన్వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో అమ్మ మాట అంగన్వాడీ బాట ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో అంగన్వాడీ సూపర్వైజర్ అనిత ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ మూడేళ్ల పై బడిన చిన్నారులందరిని అంగన్వాడీ కేంద్రానికి పంపించాలన్నారు. అంగన్వాడి కేంద్రాల్లో చిన్నారుల సంఖ్య పెంచేందుకే వారం రోజులపాటు ప్రభుత్వం ఈ కార్యక్రమం ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. తల్లిదండ్రులు ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ కమిటీ అధ్యక్షులు గడ్డం మహేశ్వరి, అంగన్వాడీ టీచర్స్ కలకోట ఇందిరా, కె శోభారాణి, ఆయాలు మంజుల, మనమ్మ ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా మహిళా అధ్యక్షురాలు రేగ కళ్యాణి



తాడ్వాయి జూన్ 17మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని కామారం పిటి గ్రామంలో మంగళవారం భూభారతి రెవెన్యూ సదస్సును మండల ఇన్చార్జి తాహసిల్దార్ సురేష్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించి పలువురు రైతులు అందజేసిన దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు రేగ కళ్యాణి హాజరై మాట్లాడుతూ రైతులు భూభారతి రెవెన్యూ సదస్సును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన భూభారతి నూతన చట్టం ద్వారా భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి తెచ్చిన చట్టం ద్వారా తమ భూముల సమస్యలను పరిష్కరించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# శానిటేషన్ నిర్వహణలో అలసత్వం వహించకూడదు

### బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్

### 25,26 డివిజన్ లలో శానిటేషన్ పరిశీలన

### వంద రోజుల కార్యాచరణ ర్యాలీ లో పాల్గొని

### శానిటేషన్ పై అవగాహన కల్పించిన కమిషనర్



వరంగల్ టౌన్, జూన్ 17, మేజర్ న్యూస్ సూర్య: శానిటేషన్ నిర్వహణలో అలసత్వన్ని వీడాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అన్నారు. మంగళవారం వరంగల్ నగర పరిధిలోని 25, 26 డివిజన్ లలో చార్ బౌలి ప్రాంతం లో కమిషనర్ క్షేత్రస్థాయిలో పర్యటించి సానిటేషన్ నిర్వహణను పరిశీలించారు. సిబ్బంది అటెండెన్స్ రిజిస్టర్ ను కమిషనర్ తనఖీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ జవాన్ లు సిబ్బంది మాన్యువల్ గా సంతకాలు చేయడంతో పాటు బయోమెట్రిక్ హాజరు కూడా ప్రతి రోజు ఉదయం, మధ్యాహ్నం విధులకు హాజరై, వెళ్లేటప్పుడు నమోదు చేయాలని , అటెండెన్స్ నమోదులో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని బయోమెట్రిక్ అటెండెన్స్ ఆధారంగానే వేతనాల చెల్లింపు జరుగుతుందని అన్నారు. వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ఎల్లమ్మ గుడి వద్ద గల చౌరస్తా నుండి చార్ బౌలి వాటర్ ట్యాంక్ వరకు నిర్వహించిన ర్యాలీలో కమిషనర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆ ప్రాంతంలో కలియ తిరిగిన కమిషనర్ స్థానికులతో మాట్లాడుతూ వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబల కుండా రక్షిత చర్యలు తీసుకోవాలని, కార్పొరేషన్ సిబ్బందికి సహకరించాలని, తడి పొడి చెత్తను వేరుగా అందజేయాలని అవగాహన కల్పించి ఇందుకు సంబంధించిన కరపత్రాన్ని అందజేసి ఇందుకు సంబంధించిన స్టిక్కర్ ను గృహాలకు అతికించి నిర్వహించిన స్వచ్ఛ ప్రతిజ్ఞ లో పాల్గొన్నారు. చార్ బౌలి వాటర్ ట్యాంక్ ఆవరణలో నిర్వహిస్తున్న డి ఆర్ సి సి సెంటర్ తో పాటు



నర్సరీనీ పరిశీలించి నిర్వహణ తీరును అధికారు లను అడిగి తెలుసుకున్నారు. అనంతరం బల్దియా ప్రధాన కార్యాలయ ఆవరణలో నిర్వహిస్తున్న బయో గ్యాస్ ప్లాంట్ ను సందర్శించి నిర్వహణ తీరును ప్రశంసించిన కమిషనర్ ప్లాంట్ సామర్థ్యాన్ని పెంచడంతోపాటు మరింత బలోపేతం చేస్తూ మరో ప్లాంటు ఏర్పాటు కు చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో సి.ఎం.హెచ్.ఓ డా.రాజారెడ్డి ,ఇంచార్జి ఎస్ ఈ, సి పి లు శ్రీనివాస్ రవీందర్ రాడేకర్ ,వెటర్నరీ డాక్టర్ డా.గోపాల్ రావు ,ఎం హెచ్ ఓ డా.రాజేష్, ఏ సి పి ఖలీల్, సానిటరీ సూపర్ వైజర్ భాస్కర్, ఏ ఈ లు మొజామిల్ హబీబ్, శానిటరీ ఇన్స్పెక్టర్ శ్యామ్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులు రైతుభరోసా వివరాలు ఇవ్వాలి

### ఈ నెల 20 వరకు గడువు

### క్లస్టర్ ఏఈఓ వద్ద నమోదు చేసుకోవాలి

### గీసుగొండ ఏవో - హరిప్రసాద్ బాబు



గీసుగొండ జూన్ 17 మేజర్ న్యూస్ (సూర్య): మండలంలో ఇప్పటివరకు రైతు భరోసా పొందని కొత్త పట్టాదారులు,పాత పట్టాదారులు,అకౌంట్లో లోపాల వల్ల రైతు భరోసా అందని రైతులు తమ వివరాలను ఈనెల 20 వ తేదీలోపు అందచేయాలని గీసుగొండ ఏవో పి.హరిప్రసాద్ బాబు తెలిపారు.రైతులు 05/06/2025 తేదీ నాటికి పట్టాదారు పాసు బుక్కు కలిగి ఉన్న ప్రతి రైతు ఈ సంవత్సరం వానకాలానికి రైతు భరోసా పొందడానికి అర్హులుగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిందన్నారు.ఇప్పటికే రైతు భరోసా పొందుతున్న వాళ్లకు యధావిధిగా రైతు భరోసా అందుతుందని,కొత్తగా పాస్ బుక్ పొందిన రైతులు తమ బ్యాంకు అకౌంట్, ఆధార్ కార్డు,పట్టాదారు పాస్ బుక్ జిరాక్స్ కాపీలను దగ్గర్లోని క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారికి అందజేసి రైతు భరోసా పొందవచన్నారు.రైతు బీమా చేయించుకోదలచిన వారు రైతు బీమా దరఖాస్తు ఫారంతో పాటు నామినీ ఆధార్ కార్డును కూడా జత చేసి ఏఈఓ కార్యాలయంలో అందచేయాలని తెలిపారు.గత కొన్ని సంవత్సరాలుగా పట్టాదారు పాస్ బుక్ కలిగి ఉండి వివిధ కారణాల రీత్యా రైతు భరోసా కోసం దరఖాస్తు చేసుకొని వారు క్లస్టర్ ఏఈఓ ను సంప్రదించి పైన తెలిపిన డాక్యుమెంట్లు ఇవ్వాలని అన్నారు.అకౌంట్ నెంబర్ సరిగ్గా లేక రైతుభరోసా డబ్బులు పడని రైతులు కూడా తమ అకౌంట్ వివరాలు అందజేయాలని తెలిపారు.గ్రామాల వారిగా చూసినట్లయితే ధర్మారంలో 24, శాయంపేటలో 14, వంచనగిరిలో 32, ఏలకుర్తిలో 11, మునుగొండలో 14, రామచంద్రపురం లో 4, గీసుగొండలో 59, మచ్చాపూర్ లో 26, ఊకల్లో 18, బొడ్డుచింతలపల్లిలో 15, గొర్రెకుంటలో 41, మొగలిచెర్లలో 45, పోతురాజు పల్లి లో 26, అనంతరంలో 9, కొమ్మాల లో 4, విశ్వనాధపురం లో 16 మంది రైతులు తమ వివరాలు వ్యవసాయ విస్తరణ అధికారులకు అందచేయాలని సూచించారు.మండలం మొత్తం మీద కొత్త పట్టాదారులు 195 మంది, పాత పట్టాదారులు 140 మంది మరియు డిబిటి ఫెయిల్ అయిన వాళ్ళు 23 మంది తమ దరఖాస్తులను వ్యవసాయ శాఖ కార్యాలయంలో అందజేయాలని సూచించారు.ఈనెల 20తో దరఖాస్తుల సమర్పించాల్సిన గడువు ముగుస్తున్నందున రైతు సోదరులు వెంటనే స్పందించే మీ సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులు సంప్రదించి వివరాలు నమోదు చేసుకోవాలని తెలిపారు.

# బాల్యవివాహల నిర్మూలనలో పంచాయతీ కార్యదర్శులు ప్రధాన పాత్ర పోషించాలి




### మనమంతా కలిసి బాల్య వివాహ రహిత జిల్లాగా ములుగును రూపుదిదుద్దాం

### బాల్య వివాహ నిరోధక అధికారి సీడీపీఓ శ్రీమతి ఈ పి. ప్రేమలత

ఏటూరునాగారం. జూన్ 17. మేజర్ న్యూ స్ సూర్య : మంగళవారం ఏటూరునాగారం మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయం లోని సమావేశ మందిరంలో జిల్లా బాలల పరిరక్షణ విభాగము ములుగు ఆధ్వర్యంలో మండలం లోని పంచాయతీ కార్యదర్శులకు బాల్యవివాహల నిషేధ చట్టం - 2006 పై శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. జిల్లా బాలల పరిరక్షణ విభాగము పరిరక్షణ అధికారి ఎన్. హరికృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బాల్య వివాహ నిరోధక అధికారిణి మరియు ఏటూరునాగారం సి డిపి ఓ. ప్రేమలత గారు మాట్లాడుతూ నేటి ఆధునిక సమాజంలో ఇప్పటికీ బాల్య వివాహాలు సవాల్ గా మారాయని, మారుమూల ప్రాంతాల్లో వివిధ కారణాలతో బాల్య వివాహాలు నమోదవుతున్నాయని అన్నారు. గ్రామ స్థాయిలో బాల్య వివాహ నిరోధక అధికారులుగా పంచాయతీ కార్యదర్శులు వ్యవహరించాల్సి ఉన్నందున, బాల్య వివాహాల నిర్మూలనలో పంచాయతీ కార్యదర్శులు ప్రధాన పాత్ర పోషించాలని అన్నారు.బాల్య వివాహ రహిత జిల్లాగా ములుగును రూపుదిద్దడమే లక్ష్యంగా కృషిచేద్దామని పిలుపునిచ్చారు.అనంతరలో ఎంపీఓ కుమార్ మాట్లాడుతూ ఏటూరునాగారం మండలంలోని పంచాయతీ కార్యదర్శులు అందరూ తమ గ్రామ పంచాయతీలను బాలలకు స్నేహ పూర్వకంగా తీర్చిదిద్దేందుకు జిల్లా బాల పరిరక్షణ అధికారులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు.ఆ తదుపరి మరో ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా బాలల పరిరక్షణ అధికారి జె ఓంకార్ ఓదెలు గారు పంచాయతీ కార్యదర్శులకు బాల్య వివాహ నిషేధ చట్టం - 2006 పై శిక్షణ ను ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాల్యవివ్ నిషేధ చట్టం -2006 ప్రకారం 18 సం.లు నిండని అమ్మాయిలు 21 సం.లు నిండని అబ్బాయిలకు వివాహం చేయడం చటరీత్యా నేరం అని అన్నారు.ఎవరైనా బాల్య వివాహానికి ప్రోత్సహించిన, సహకరించినా, జరిపించిన అటువంటి వారందరికీ చట్టరీత్య కఠిన చర్యలు తప్పవని అన్నారు.ఈ చట్టాన్ని ఉల్లంఘించిన వారికి 2 సం.లు జైలు శిక్ష మరియు 1 లక్ష రూపాయల జరిమానా ఉంటుందని అన్నారు.మహిళలకు జైలు శిక్ష నుండి మినహాయింపు ఉందని అన్నారు.ఒకవేళ వరుడు మేజర్ అయ్యి ఉంటే అతడికి కూడా ఇదే శిక్ష వర్తిస్తుందని తెలిపారు.వివాహం జరిగినప్పటికీ మైనర్ అయిన భార్యతో లైంగిక సంబంధం కలిగి ఉండటం తీవ్రమైన నేరం గా పరిగణించాల్సి వస్తుందని సుప్రీం కోర్టు తెలిపిందని అన్నారు.

ఒకవేళ అలా గనుక జరిగితే ఆ వరుడిపై పి ఓ సి ఎస్ ఓ చట్టం క్రింద కేసు నమోదు చేయాల్సి వస్తుందని వివరించారు.అనంతరం పరిరక్షణ అధికారి ఎన్.హరికృష్ణ మాట్లాడుతూ ఈ బాల్య వివాహాలను నిరోధించేందుకు చట్టం లో బాల్య వివాహ నిరోధక అధికారులను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. జిల్లా స్థాయి లో కలెక్టర్ బాల్య వివాహ నిరోధక అధికారిగా వ్యవహరిస్తారని, అదే డివిజన్ స్థాయిలో అయితే ఆర్డీవో ప్రాజెక్టు స్థాయిలో ఐతే సీడీపీఓ మండల స్థాయిలో అయితే తహశీల్దారు గారు అలాగే గ్రామ స్థాయిలో అయితే పంచాయతీ కార్యదర్శి, గ్రామ రెవెన్యూ అధికారి, గ్రామ బాలల పరిరక్షణ కమిటీలు బాల్య వివాహ నిరోధక అధికారులుగా భాద్యతలు వ్యవహరించాల్సి ఉంటుందని వివరించారు.అలాగే పిల్లలకు ప్రమాదకర లేదా అత్యవసర సమయాల్లో చైల్ హెల్ప్ లైన్ 1098 లేదా 112 కి ఫోన్ చేసి ఫిర్యాదు చేయడం ద్వారా పిల్లలను కాపాడవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమం లో స్థానిక ఐసిడిఎస్ సూపర్వైజర్ దివ్య, సి.హెచ్.ఎల్.కేస్ వర్కర్ వై.చంటి, వివిధ గ్రామ పంచాయతీల కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# మైనర్లకు వాహనాలు ఇస్తే చట్టపరమైన చర్యలు

### డి.ఎస్.పి సూర్యనారాయణ

కాటారం, జూన్ 17, మేజర్ సూర్య న్యూస్: మైనర్లకు వాహన యజ మానులు, తల్లిదండ్రులు ఎట్టి పరిస్థితులలో వాహనాలు ఇవ్వద్దని, ఈ విష యంలో నిర్లక్ష్యంగా ఉంటే కఠిన చర్యలు తప్పవని కాటారం డి.ఎస్.పి సూర్య నారాయణ హెచ్చరించారు . కాటారం మండలంలోని మేడిపల్లి గ్రామపం చాయతీ పరిధిలో బస్వాపూర్ గ్రామానికి చెందిన మైనర్ బాలుడుతో ట్రాక్టర్ యజమాని వేన్నపురెడ్డి సమ్మయ్య ట్రాక్టర్ తో పనిచేస్తుండగా యజమాని, వాహనంపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ




సందర్భంగా డి.ఎస్.పి మాట్లాడుతూ మైనర్లకు వాహనాలు ఇవ్వడం, నడపమని ప్రోత్సహించడం చట్టరీత్య నేరమన్నారు. మైనర్లపై కేసు నమోదు చేయడంతో పాటు వాహనాలు సీజ్ చేస్తామని, యజమానులపై కూడా కేసు నమోదు చేస్తామని సూచించారు. నిత్యం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే వాహనాల తనిఖీ కి ప్రజలు సహకరించాలని, మైనర్లకు ఎట్టి పరిస్థితుల్లోనూ వాహనాలు ఇవ్వరాదని సూచించారు. మైనర్లతో పనులు చేస్తే బాల కార్మిక చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



# గిరిజన విజ్ఞాన పీఠంలో చరిత్ర, టూరిజం పీజీ కోర్సు ప్రవేశపెట్టాలి

గీసుగొండ జూన్ 17 మేజర్ న్యూస్ (సూర్య)గిరిజన విజ్ఞాన పీఠంలో ఈ విద్యా సంవత్సరం నుండి నూతనంగా చరిత్ర,టూరిజం కోర్సును ప్రవేశపెట్టాలని చరిత్ర పరిరక్షణ సమితి నాయకులు వరంగల్లు జిల్లా కేంద్రంలోని శ్రీ సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం జాన పద గిరిజన విజ్ఞానం పీఠం పిఠాధిపతి డాక్టర్ గడ్డం వెంకన్నకు వినతిపత్రం అందచేశారు.ఈ సందర్భంగా పిఠాధిపతి మాట్లాడుతూ చరిత్ర టూరిజం కోర్సు గురించి రిజిస్ట్రార్ దృష్టికి తీసుకువెళ్లి ఈ విద్యా సంవత్సరం నుండి చరిత్ర,టూరిజం కోర్సు పెట్టుటకు తన వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు చరిత్ర పరిరక్షణ సమితి నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో చరిత్ర పరిరక్షణ సమితి,కాకతీయ యూనివ ర్సిటీ కన్వీనర్ డాక్టర్ బి.రమేష్ నాయక్,మాలోత్ వెంకన్న నాయక్, చరిత్ర పరిరక్షణ సమితి నాయకులుభుక్య రమేష్ నాయక్,బానోతు సాయి కృష్ణ, అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.రవికుమార్,డా.బి.సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాల పరిశీలన



గీసుగొండ జూన్ 17 మేజర్ న్యూస్ (సూర్య)మండలము లోని అసెంబ్లీ,పార్లమెంట్ సెగ్మెంట్ కు సంబంధించిన పోలింగ్ కేంద్రాలను గీసుకొండ తహసీల్దార్ యం.డి రియాజుద్దిన్ మంగళవారం పరిశీలించారు. మండలములో 52 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయన్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు పన్నెండు వందల ఓట్లు దాటిన పోలింగ్ కేంద్రాలను గుర్తించి అదనంగా మరో ఐదు పోలింగ్ కేంద్రాలను గొర్రెకుంటలో 2, మొగిలిచర్ల లో 2, మచ్చాపూర్ లో 1 పోలింగ్ కేంద్రాల కు ప్రతిపాదనలు పంపిస్తున్నట్లు తహసిల్దార్ రియాజుద్దిన్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్ ఐ లు సాంబయ్య,శ్రీకాంత్ లు పాల్గొన్నారు.

# రైలు కింద పడి యువకుడు ఆత్మహత్య

నల్లబెల్లి, జూన్ 17, మేజర్ న్యూస్ సూర్య: కుటుంబ కలహాల తో యువకుడు ఆత్మహత్య చేసు కున్న ఘటన నల్లబెల్లిలో మంగళవారం చోటు చేసుకుంది. గ్రామ స్తుల తెలిపిన వివ రాల ప్రకారం నల్ల బెల్లి గ్రామానికి చెందిన ఉడత రాజు తండ్రి సదానందం ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు. కొన్ని రోజులుగా కుటుంబ సమస్యలతో ఇబ్బంది



పడుతున్నారు .దీంతో మనస్థాపానికి చెంది రాజు ధర్మారం సమీపంలో రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నట్లు సానికులు తెలిపారు.



## ఇందిరమ్మ ఇండ్లు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకే

### బిజెపి మండల అధ్యక్షులు తాళ్లపల్లి లక్ష్మణ్ గౌడ్

తాడ్వాయి జూన్ 17మేజర్ న్యూస్ సూర్య : ఇందిరమ్మ ఇండ్ల పేదలకు ఇవ్వకుండా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకే ఎంపిక చేశారని బిజెపి మండల అధ్యక్షులు తాళ్లపల్లి లక్ష్మణ్ గౌడ్ అన్నారు.నార్లపూర్ లో ఏర్పాటు చేసి సమావేశంలో మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు అర్హులైన నిరుపేదలకు ఇవ్వకుండా కాంగ్రెస్ నాయకులకు ముడుపులు ఒప్పజెప్పిన వారికి ఇస్తున్నారని ముఖ్య నాయకులు ఇండ్లు పంచుకొని ముడుపులు ఇచ్చిన వారికి ఇందిరమ్మ ఇల్లు కేటాయించరన్నారు.కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద కేటాయించిన ఇండ్లను అర్హులైన అందరికీ ఇస్తుంటే కాంగ్రెస్ ప్రభుత్వం తామే పూర్తిగా ఇస్తున్నట్లుగా ప్రచారం చేసుకొని కాంగ్రెస్ కార్యకర్తలకె ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ చేసి అసలైన నిరుపేదలకు అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి చెంగల సుభాష్,కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు భూక్యా శ్రీను, ఓబీసీ మండల అధ్యక్షులు ఎరుకల శ్రీను, బీజేవైయం జిల్లా ప్రధాన కార్యదర్శి మాదరి శ్రీకాంత్, మండల కోశాధికారి అలకుంట చిన్న, మండల నాయకులు జీడీ ప్రశాంత్,రమేష్ బూత్ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి,వెంకటయ్య, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## మొగిలిచర్లలో చోరీ

### ఇంటి తాళం పగలగొట్టి రూ.75వేలు అపహరణ

గీసుగొండ జూన్ 17 మేజర్ న్యూస్ (సూర్య): దొంగలు ఓ ఇంటి తాళం పగలగొట్టి రూ.75వేలు ఎత్తుకెళ్లిన సంఘటన మండలంలోని మొగిలిచర్ల గ్రామంలో జరిగింది...పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం మొగిలిచర్ల గ్రామానికి చెందిన అచ్చె సమ్మక్క తన ఆరోగ్యం బాగాలేక తన ఇంటికి తాళం వేసి హైదరాబాద్ లో ఉంటున్న తన కొడుకు శ్రీనివాస్ వద్దకు జూన్ 9వ తేదీన వెళ్ళారు.ఇంటి ప్రక్కన గల అచ్చ మాధవి సమ్మక్క ఉంటున్న ఇంటి తాళం పగలగొట్టి ఉన్నదని ఫోన్ ద్వారా సమాచారం ఇవ్వగా వారు ఇంట్లోకి వచ్చి చూడగా ఇంటిలోని బీరువాలో ఉన్న రూ.75 వేల రూపాయల నగదును గుర్తు తెలియని దొంగలు బీరువా తాళం పగలగొట్టి ఎత్తుకెళ్లారని అచ్చే శ్రీనివాస్ ఇచ్చిన దరఖాస్తు మేరకు పోలీసులు కేసు నమోదు చేసినట్లు సీఐ ఏ.మహేందర్ తెలిపారు.

# భూమి ఇవ్వడానికి ముందకు రావడం అభినందనీయం

### వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

వర్ధన్నపేట జూన్ 17 మేజర్ న్యూస్ సూర్య : అసైన్డ్ భూమిని సాగు చేసుకుంటున్న దళిత గిరిజన పేద రైతులు స్కూల్, ప్రభుత్వ కార్యాలయాల కోసం భూమి ఇవ్వడానికి ముందుకు రావడం అభినందనీయమని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. మంగళవారం వర్ధన్నపేట పట్టణ శివారలోని గువ్వబోడులోని 118 ఎకరాలలో ఇంటిగ్రేటేడ్ స్కూల్, మున్సిప్పోర్టు, సబ్జైల్, సబ్ డివిజన్ కార్యాలయాలను ఏర్పాటు చేయాడానికి వర్ధన్నపేట మున్సిపల్ కమీషనర్ ఇమ్మడి సుధీర ్కుమార్, తహాశీల్దార్ విజయాసాగర్లతో కలిసి ఆ స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ సుధీర్ఘ కాలంగా ఎంతోమంది ఎమ్మె ల్యేలు ఈ నియోజకవర్గ అభివృద్ధికి ఏ రోజు పట్టించున్న పాపన పోలేదన్నారు. నియోజకవర్గ కేంద్రంలో అనువైన స్థలం లేదని దాటవేసి ప్రభుత్వ విద్యాసంస్థలను ఇతర ప్రాంతాలకు తరలించుకుపోయారన్నారు. దీంతో నియోజకవర్గ కేంద్ర అభివృద్ధి కుంటుపడిపోయిందని అన్నారు. నేను నాయకుడుని కాదు... సేవకుడిని అని మరోసారి నిరుపించుకొనే సమయం ఆసన్నమైందని,





వర్ధన్నపేట పట్టణ ప్రజలు ఎంతోకాలంగా ఎదురు చూస్తాన్న ఇంటిగ్రేటేడ్ స్కూల్ మంజూరు కావడంతో వారి ఆనందానికి అవదులు లేవని గ్రామస్తులు పెద్దఎత్తున తరలివచ్చి స్వాగతం పలకడం ఇందుకు నిదర్శనం అన్నారు. గువ్వలబోడు ప్రాంతం ఇంటిగ్రేటేడ్ పా ఠశాల నిర్మాణానికి అనుకులంగా ఉందని రావాణ సౌకార్యాలు మేరుగ ఉన్నాయని విద్యార్థులకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా పాఠశాలకు చేరుకునే ఆవకాశం ఉందన్నారు. త్వరలోనే నిర్మాణం పనులు ప్రారంభమై విద్యార్థులకు త్వరితిగతన అందుబాటులోకి తీసుకువచ్చేందకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఆధునిక వసతులతో కూడిన ఈ పాఠశాల ద్వారా నాణ్యమైన విద్యా అందుబాటులోకి వచ్చి విద్యార్థులు ఉన్నతస్థాయికి చేరుకునే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు మైస సురేష్, మండల అధ్యక్షుడు సత్యనారాయణ, మాజీ కౌన్సిలర్లు తుమ్మల రవీందర్, మంచాల రామకృష్ణ, సమ్మెట సుధీర్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు తుల్లా రవి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మల్లెపాక సమ్మయ్య, నాయకులు చోటే, కోశాల వెంకన్న, కలకత్తా ముత్తయ్య, పులి శ్రీనివాస్, చిటూరి రాజు, కీమా నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# బాలల సంరక్షణ అందరి బాధ్యత

### తహసిల్దార్ కె విజయలక్ష్మి

టేకుమట్ల జూన్17 మేజర్ న్యూస్ సూర్య : బాలల సంరక్షణ అందరి బాధ్యత అని, బడిబయట పిల్లలు బడిబాట పట్టాలని తహసిల్దార్ కె విజయలక్ష్మి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయం, ప్రభుత్వ పాఠశాలలో జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ సహాయ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్జీవో ఆధ్వర్యంలో బాల కార్మిక వ్యతిరేక దినోత్సవ పోస్టర్ ను వేరువేరుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ కే విజయలక్ష్మి మాట్లాడుతూ, బాల కార్మికుల నిర్మూలన కోసం ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకొని బలమైన భారతదేశ నిర్మించడానికి బాటలు వేయాలంటే బాల కార్మిక వ్యవస్థను రూపుమాపాలని బడి బయట పిల్లలు బడిలో చేరి దేశానికి ఉపయోగపడే పౌరులుగా తయారవ్వాలని ఎందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. బాల కార్మిక నిర్మూలన కోసం ఎన్జీవో చేస్తున్న సేవలను ఆమె అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ సురేష్, ప్రధానోపాధ్యాయుడు తోట మహేందర్, సీనియర్ అసిస్టెంట్ విజయ్ కుమార్, ఎన్జీవో మండల మొబలైజర్స్ పార్నంది సదానందం, శ్రీలత, కోమల, పాల్గొన్నారు.









## నాయి బ్రాహ్మణ సంఘం

### మండలాధ్యక్షునిగా రెండోసారి కొలిపాక వేణు

స్టేషన్ ఘనపూర్,జూన్17,మేజర్ న్యూస్(సూర్య):జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ నాయి బ్రాహ్మణ సేవా సంఘం మండలాధ్యక్షునిగా డివిజన్ కేంద్రానికి చెందిన కొలిపాక వేణు రెండో సారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.మంగళవారం స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని శ్రీ తిరుమల నాథ స్వామి ఆలయంలో నాయీబ్రాహ్మణ సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు అరిగెల శ్రీరాములు ప్రధాన కార్యదర్శి గజ్వెల్లి రఘుపతి,వర్కింగ్ ప్రెసిడెంట్ కొత్తపల్లి వెంకటేష్,కోశాధికారి కొత్తపల్లి ప్రశాంత్ ఆధ్వర్యంలో నాయిబ్రాహ్మణ సేవా సంఘం మండల కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఇందులో అధ్యక్షునిగా కొలిపాక వేణు,ప్రధాన కార్యదర్శి కుంబోజు గౌరీష్,కోశాధికారి కోడేపాక యాకయ్య,వర్కింగ్ ప్రెసిడెంట్ కొలిపాక మహేందర్ గౌరవాధ్యక్షుడు కొలిపాక శంకర్,ఉపాధ్యక్షుడు సోన్నాయిల వెంకటేష్,సలహాదారులు సోన్నాయిల తిరుమలేష్,కొలిపాక రవి లు ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు శ్రీరాములు మాట్లాడుతూ రాష్ట్రంలో నాయిబ్రాహ్మణ కులస్తుల షాపులలో పెండింగులో ఉన్నటువంటి కరెంటు బిల్లులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చెల్లించాలన్నారు.అదేవిధంగా కార్పొరేట్ సెలూన్ షాపులను కట్టడి చేయాలని కోరారు.మండలాధ్యక్షుడు కొలిపాక వేణు మాట్లాడుతూ మండల పరిధిలోని నాయీబ్రహ్మణుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. తనపై నమ్మకంతో తనకు రెండో సారి మండలాధ్యక్షుని పదవి బాధ్యతలు అప్పగించిన జిల్లా కమిటి బాధ్యులకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా జిల్లా కమిటీ బాధ్యులు వేణుకు నియామక పత్రం అందజేశారు.

# నగర ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి

### నగర మేయర్ గుండు సుధారాణి, జిడబ్ల్యూఎంసి కమిషనర్ చాహత్ బాజ్ పాయ్

వరంగల్ టౌన్, జూన్ 17, మేజర్ న్యూస్ సూర్య: బల్దియా ద్వారా నగర ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అధికారులు సమష్టిగా కృషి చేయాలని గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, జిడబ్ల్యూఎంసి కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అన్నారు. మంగళవారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని మేయర్ కాన్ఫరెన్స్ హాల్లో అన్ని విభాగాల అధికారులతో సమావేశమైపారిశుద్ధ్యం, ఇంజనీరింగ్, పట్టణ ప్రణాళిక, ఎలక్ట్రికల్, హార్టికల్చర్, డి ఆర్ ఎఫ్ కార్యకలాపాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా పారిశుద్ధ్య నిర్వహణ, వాహనాల స్థితిగతుల పై వారు సమీక్షించగా, బల్దియా పరిధిలో 66 డివిజన్ లు ఉన్నాయని, ప్రతి డివిజన్ కు ఇద్దరు జవాన్లు, 28 నుండి 35 వరకు పారిశుద్ధ్య కార్మికులు, 501 పారిశుద్ధ్య వాహనాలు అందులో క్రాంప్టర్లు, డోజర్స్, హిటాచి మిషన్స్, టిప్పర్స్, స్వీపర్ మిషన్స్, స్వచ్ఛ ఆటోలు, ట్రాక్టర్లు తదితర వాహనాలు ఉన్నాయని, మూడు వైకుంఠ రథాల సేవలు అందిస్తున్నాయి.440 టన్నుల చెత్త ప్రతిరోజు సేకరణ జరుగుతుందని, 22 డిఆర్సి కేంద్రాలు,హసన్పర్తి లో ఏబీసీ సెంటర్ నిర్వాహణ, రాంపూర్ డంప్ యార్డ్ నిర్వహణపై సీఎం హెచ్ ఓ డాక్టర్ రాజారెడ్డి తెలుపగా పారిశుద్ధ్య నిర్వహణ పటిష్టంగా జరగాలని, ప్రతి గృహం నుండి ప్రతిరోజు స్వచ్ఛ ఆటోల ద్వారా తడి పొడి చెత్త సేకరణ జరిపి సెకండరీ ట్రాన్స్ఫర్ స్టేషన్ లకు తరలించాలన్నారు. పారిశుద్ధ్య నిర్వహణకు ఎలాంటి ఆటంకం కలుగ కుండా ఎప్పటికప్పుడు మరమ్మతులు జరగాలన్నారు. ఇంజనీరింగ్ అధికారులతో ప్రతిరోజు మంచినీటి సరఫరా, ఫిల్టర్ బెడ్ల నిర్వహణ, లీకేజీల అరికట్టుట, వర్షాకాలంలో వరద నివారణకు చర్యలపై అధికారులతో సమీక్షించగా, మహానగరంలోని సుమారు 10 లక్షల మందికి 85 శాతం ప్రతిరోజు, 15 శాతం దినం తప్పి దినం మంచినీరు సరఫరా జరుగుతున్నదని, ధర్మసాగర్ లోని ప్రధాన నీటి సోర్స్ ద్వారా ధర్మసాగర్, కాకతీయ యూనివర్సిటీ, దేశాయిపేట్, వడ్డేపల్లి ఫిల్టర్ బెడ్ల ద్వారా రా వాటర్ ను శుద్ధి చేసి స్వచ్ఛ తాగునీటిని , 125 ఈ ఎస్ ఎల్ ఆర్ ల ద్వారా




అందిస్తున్నట్లు, 230 ఎంఎల్డి నీటి సామర్థ్యం ఉండగా ప్రతిరోజు 205 ఎమ్మెల్డి నీటిని వినియోగిస్తున్నట్లు ఇంచార్జ్ ఈ ఎస్ సి శ్రీనివాస్ తెలుపగా, ప్రణాళిక బద్ధంగా ఎప్పటికప్పుడు లీకేజీలను అరికడుతూ, నిత్యం క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తూ చివరి ఇంటి వరకు నీరందేలా చూడాలని, ఏదైనా కారణాల చేత నీరందరిని ప్రాంతాలకు ట్రాక్టర్ల ద్వారా నీటి సరఫరా చేయాలన్నారు. వర్షాకాలంలో నగరంలోని లోతట్టు ప్రాంతాలు ముంపునకు గురి కాకుండా ముందస్తుగా చర్యలు చేపట్టాలని, నగరంలోనిప్రధాన నాలాల పూడికతీత పూర్తయిందని, అంతర్గత నాలాలు కూడా ఎప్పటికప్పుడు శుభ్రం చేయడంతో పాటు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మాన్సూన్ రెస్పాన్స్ టీంలు , డి ఆర్ ఎఫ్ బృందాలతో సమన్వయం చేసుకుంటూ క్రియాశీలంగా పనిచేయాలన్నారు. డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ విభాగం సిబ్బంది పరికరాల గురించి అడిగి తెలుసుకుని సిద్ధంగా ఉండాలన్నారు. సాధారణ నిధులు, 15 ఫైనాన్స్ నిధులు, స్టేట్ ఫైనాన్స్ తదితర నిధులతో చేపట్టి పూర్తయిన, కొనసాగుతున్న, పనులపై సమీక్షించి సకాలంలో ఆయా అభివృద్ధి పనులను పూర్తిచేయాలని ఆదేశించారు. నగర వ్యాప్తంగా ప్రధాన రహదారులతో పాటు వీధులలో వీధి దీపాలు సక్రమంగా పని చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు.పట్టణ ప్రణాళిక విభాగం నిర్వహణ, టి జి బి పాస్ కింద భవన నిర్మాణాల , లే అవుట్ల అనుమతులు, ఎల్ఆర్ఎస్ పురోగతి సమీక్షించగా, ఈ సంవత్సరం టి జి బిపాస్ కింద 2527 భవన నిర్మాణాల అనుమతుల మంజూరు, ఎల్ ఆర్ ఎస్ క్రింద లక్ష దరఖాస్తులు రాగా అందులో 31,262 ఫీజు చెల్లించగా వారి ప్లాట్ల క్రమబద్ధీకరణ ద్వారా దాదాపు 134 కోట్ల ఆదాయం సమకూరిందని ఇన్చార్జ్ సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్ తెలిపారు. ప్రభుత్వం 30 జూన్ 2025 వరకు పొడిగించి నందున నగర ప్రజలు సద్వినియోగం చేసుకునేలా చూడాలన్నారు.హార్టికల్చర్ విభాగం ద్వారా నర్సరీల నిర్వహణ, అమృత్ 2.0, వన మహోత్సవం తదితర అంశాలపై సమీక్షించగా, 13 నర్సరీలు నిర్వహిస్తున్నామని, అమృత్ 2.0, లో భాగంగా నగరంలోని మూడు చెరువుల గట్లపై మొక్కలు నాటుతున్నట్లు హార్టికల్చర్ ఆఫీసర్ రమేష్ తెలుపగా బల్దియా పరిధిలో మన మహోత్సవంలో 15 లక్షల మొక్కలు నాటే లక్ష్యాన్నికి అనుగుణంగా మొక్కలు సిద్ధం చేయాలని మేయర్, కమిషనర్ ఆదేశించారు. అనంతరం సఫాయి మిత్రా కార్మికుల ఆరోగ్య రక్షణలో భాగంగా నమస్తే కార్యక్రమం క్రింద 37 మంది సఫాయి మిత్ర కార్మికులకు, సెప్టిక్ ట్యాంక్ ఆపరేటర్లకు పి పి ఈ కిట్లను అందజేశారు. సమావేశంలో అదనపు కమిషనర్ జోన, ఇంచార్జ్ సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, ఇంచార్జ్ ఎస్ ఈ శ్రీనివాస్, సీఎం హెచ్ ఓ డాక్టర్ రాజారెడ్డి, అకౌంట్స్ ఆఫీసర్ శివ లింగం, హార్టికల్చర్ ఆఫీసర్లు రమేష్, లక్ష్మారెడ్డి ఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్, డీఎఫ్ శంకర్ లింగం, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు మహేందర్, రవికుమార్, సంతోష్ బాబు, మాధవి లత, అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించాలి

### కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చిన డిసిసి అధ్యక్షుడు పైడాకుల అశోక్, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కుంజా సూర్య

ములుగు, సూర్యప్రతినిధి జూన్ 17 (మేజర్ న్యూస్): రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున సిద్ధంగా ఉండాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ రాష్ట్ర యువజన సంఘం ప్రధాన కార్యదర్శి కుంజ సూర్య పిలుపునిచ్చారు. ములుగు జిల్లా కేంద్రంలో మంగళవారం ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించగా ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కుంజా సూర్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 19న కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత భావిభారత ప్రధాని శ్రీ రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా ఉదయం 9 గంటలకు ములుగు జిల్లా కేంద్రంలోనీ గట్టమ్మ దేవాలయం నుండి ఇంచర్ల ఎంఆర్ ఫంక్షన్ హాల్ వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించి ఘనంగా జన్మదిన వేడుకలు జరుపుకోవాలని పిలుపునిచ్చారు. రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలకు ములుగు జిల్లాలోని అన్ని మండల నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, సీనియర్ నాయకులు కార్యకర్తలు, మీడియా మిత్రులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ సమావేశంలో ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్, కిసాన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గొల్లపల్లి రాజేందర్ గౌడ్, జిల్లా యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎండీ ఇస్సార్ ఖాన్,





యూత్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అశ్విన్ రాథోడ్, జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు పల్లె జైపాల్ రెడ్డి, నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు మారం సుమన్ రెడ్డి, జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు వంగ రవి యాదవ్, రవాణా శాఖ రాష్ట్ర సభ్యులు వసంత శ్రీనివాస్, ములుగు మండల పార్టీ అధ్యక్షుడు ఎండీ చాంద్ పాషా, జిల్లా నాయకులు యూత్ నాయకులు,సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు అందిస్తాం



చిలుకోడు గ్రామ పంచాయతీలో ఇందిరమ్మ ఇళ్లు శంకుస్థాపన

డోర్నకల్ జూన్ 17: మేజర్ న్యూస్ (సూర్య)పేదింటి కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు వరం లాంటిదని,విడుతల వారీగా అర్హులందరి ఇందిరమ్మఇళ్లు అందిస్తామని కాంగ్రెస్ జిల్లాఉపాధ్యక్షుడు డాక్టర్ బత్తుల.శ్రీనివాస్ అన్నారు.పది సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో ఏ ఒక్కరికీ సొంతింటి కల సహకారం కాలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో పేదలకు ఇందిరమ్మ ఇండ్ల కల సహకారం అవ్వడం సంతోషంగా ఉందన్నారు.కేసీఆర్ 10 సంవత్సరాల కాలంలో 8 లక్షల కోట్ల అప్పులు చెయ్యడం తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆర్థిక పరిస్థితులు చక్కదిద్దుతూ సంక్షేమ పథకాలని తెలంగాణ ప్రజలకి అందిస్తున్నారన్నారు. డిప్యూటీ స్పీకర్ స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ రాంచంద్రునాయక్ చొరవతో మరిన్ని ఇండ్లు మంజూరు అవుతాయని చిలుకోడు గ్రామ ప్రజలు ఎవరు అధైర్య పడవద్దని విడతల వారీగా అర్హత ఉన్నవారికి ఇల్లు మంజూరు చేస్తామని తెలిపారు.బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాసం శేఖర్, మండల నాయకులు అంగోత్ వెంకన్, గ్రామ మాజీ సర్పంచ్ రాయల వెంకటబాబు,గ్రామ అధ్యక్షులు బండి ఉదయ్,ఆకునూరి సురేష్,మిట్టకోలా నగేష్, బదేటి శ్రీను,దారమళ్ళ శ్రీను,తాటి వీరేందర్,జోగి మహేష్ పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన అమ్మ చారిటబుల్ ట్రస్ట్



పాలకుర్తి జూన్ 17 మేజర్ న్యూస్ (సూర్య)పాలకుర్తి మండలంలోని లక్ష్మీ నారాయణపురం గ్రామానికి చెందిన గుండవేని రంజిత్ కుమార్ అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబసభ్యులను అమ్మ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ అతిపతి శ్రీకాంత్ పరామర్శించి ఆ కుటుంబానికి 25 కేజీల బియ్యం ,కూరగాయలు నిత్యావసరాలు అందజేశారు.తాళ్ళపల్లి సాయి మానస్ జన్మదిన సందర్భంగా కార్యక్రమం చేయడం జరిగిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించినందుకు వారికి ట్రస్ట్ ప్రతినిధులు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ జనరల్ సెక్రటరీ జీడి హరీష్,కోశాధికారి ఒగ్గె కుమారస్వామి, ట్రస్ట్ ప్రతినిధులు తాళ్ళపల్లి రత్నాకర్,పెండ్లి భాస్కర్, మృతుడి కుటుంబసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## స్పోర్ట్స్ స్కూల్ ప్రవేశాల ఎంపిక

పాలకుర్తి జూన్ 17 మేజర్ న్యూస్ (సూర్య) తెలంగాణ రాష్ట్రంలోని కరీంనగర్, ఆదిలాబాద్, హాకీంపేట స్పోర్ట్స్ స్కూల్ లలో నాలుగవ తరగతిలో ప్రవేశాల కొరకు మండల స్థాయిలో ఈ నెల 19 న ఎంపిక పోటీలు పాలకుర్తి యందు నిర్వహించబడతయని పాలకుర్తి మండల విద్యాధికారి పోతుగంటి నర్సయ్య తెలిపారు. మండల స్థాయిలో ఎంపికైన బాల బాలికలు జిల్లాస్థాయి ఎంపికలో పాల్గొనాల్సి ఉంటుందని ఆయన తెలుపారు. జిల్లా స్థాయిలో ఎంపికైన బాల బాలికలు రాష్ట్రస్థాయిలో పాల్గొనాలని, ఎంపిక కొరకు వయసు 01/09/2016 నుండి 31 /08/2017 మధ్య జన్మించి ఉండాలి. ప్రస్తుతం చదువుతున్న స్కూల్ నుండి 4వ తరగతి బోనఫైడ్ మరియు జనన ధ్రువీకరణ పత్రము, మూడవ తరగతి ప్రోగ్రెస్ కార్డ్ ,కుల ధ్రువీకరణ పత్రము మరియు ఆధార్ కార్డ్ తీసుకొని 19 /6/2025 రోజు పాలకుర్తి ఉన్నత పాఠశాలకు ఉదయం 10 గంటలకు రావాలని, ఏమైనా సందేహాలు ఉంటే 9441551154. 984924209ఈ నెంబర్లను సంప్రదించాలని ఆయన కోరారు.

## పండ్ల తోటల పెంపకానికి దరఖాస్తుల ఆహ్వానం




భీమదేవరపల్లి, జూన్ 17(మేజర్ న్యూస్ సూర్య):హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని సన్న, చిన్న కారు రైతులు పండ్లతోటల పెంపకానికి దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో వీరేశం అన్నారు. ఇందుకు సంబంధించిన వివరాలను మంగళవారం ఆయన వెల్లడించారు. భీమదేవరపల్లి మండల పరిధిలో కొత్తగా పండ్ల తోటలు సాగు చేసే రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. వరి సాగు తగ్గించి రైతులను ప్రత్యామ్నాయ పంటలవైపు మళ్లించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ఉపాధి హామీ పథకంలో పండ్ల తోటల పెంపకాన్ని ప్రోత్సహిస్తుందని, చిన్న, సన్న కారు రైతులకు రాయితీ అవకాశం కల్పిస్తుందన్నారు. ఉద్యాన పంటలైన మామిడి, బత్తాయి, నిమ్మ, సపోటా, ఆయిల్ ఫామ్, డ్రాగన్ ఫ్రూట్, మునగ, దానిమ్మ వంటి పండ్ల సాగు చేపట్టాలని సూచించారు. పండ్ల తోటల పెంపకానికి రైతులు ముందుకు రావాలని, జాబ్ కార్డ్ కలిగివున్న రైతులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శి, ఫీల్డ్ అసిస్టెంట్ లను సంప్రదించాలన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో భాజాపా గెలుపే లక్ష్యంగా పనిచేయాలి



లేగా రామ్మోహన్ రెడ్డి

పాలకుర్తి జూన్ 17 మేజర్ న్యూస్ (సూర్య)పాలకుర్తి మండలంలో వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో భాజాపా గెలుపే లక్ష్యంగా పనిచేయాలని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడులేగా రామ్మోహన్ రెడ్డి అన్నారు. మంగళవారం పాలకుర్తి మండల కేంద్రం లో ఓ వేడుక మందిరం లోపాలకుర్తి మండల బీజేపీ అధ్యక్షుడు మారం రవి కుమార్ అధ్యక్షతన, మండల సంకల్ప సభ ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో వికసిత్ భారత్, సుపరిపాలన, పేదల సంక్షేమానికి 11ఏళ్ళు పూర్తి అయిన సందర్భంగా ప్రత్యేక సమావేశం నిర్వహించడం జరిగింది.ఈసందర్భంగా రాంమోహన్ రెడ్డి మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో భారతదేశం అభివృద్ధి చెందిన దేశాలతో పోటీ పడుతుందని అన్నారు. 11సంవత్సరాలలో దేశాన్ని ఎంతో అభివృద్ధి చేశారన్నారు. కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రతి పథకం పేద ప్రజలకు అండగా నిలుస్తుందని, ప్రతి కార్యకర్త నరేంద్ర మోదీ చేస్తున్న అభివృద్ధి పథకాలను గడపగడపకు వివరించాలన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ తొందరలోనే పడిపోతుందని ఆయన ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో ప్రజలకు అబద్దాలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మడం లేదన్నారు. నరేంద్ర మోదీ ఇస్తున్న 3 నెలల రేషన్ బియ్యంన్ని త మే ఇస్తున్నట్టు గొప్పలు చెప్పుకున్న ప్రజలు ఈ విషయాన్ని నమ్మడం లేదన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో భాజపా గెలుపే లక్ష్యంగా పనిచేయాలని, కార్యకర్తలకు దిశ నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కద్ర శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ప్రోగ్రామ్ కన్వీనర్ బాగాల నవీన్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి కదుదుల నిరంజన్ రెడ్డి, జిల్లా నాయకులు కమ్మగాని శ్రీకాంత్, దుంపల సంపత్ ,పట్టణ అధ్యక్షులు పబ్బా సంతోష్,తాజా మాజీ ఎంపీటీసీ కొడిశాల యాదగిరి, తొర్రూర్ సొసైటీ డైరెక్టర్ ఈర్ల రాజు ,పార్టీ ప్రధాన కార్యదర్శులు పెనుగొండ సోమేశ్వర్ ,వేల్పుల దేవరాజు , బీజేవైఎం జిల్లా నాయకులు పూజారి మహేష్, సీనియర్ నాయకులు సునావత్ శంకర్ ,భాధవత్ భాస్కర్,శ్రీనివాస్,ఉప్పలయ్య,రాజు,అశోక్,రవిపాల్గొన్నారు.

# ఘనంగా దివ్యాంగ విద్యార్థుల అక్షరాభ్యాసం



పాలకుర్తి జూన్ 17 మేజర్ న్యూస్ (సూర్య) ఆచార్య జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని భవిత సెంటర్లో ప్రత్యేక విద్య ఉపాధ్యాయురాలు ఇందిర అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖ అధికారి పోతుగంటి నర్సయ్య పాల్గొని దివ్యాంగ విద్యార్థులకు అక్షరాభ్యాసం చేయించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక విద్య బోధిస్తూ వారికి ప్రత్యేకమైన వస్తువులతో విద్యాబోధన చేస్తున్న ఉపాధ్యాయులను ప్రశంసించారు. దివ్యాంగులు అన్ని రంగాలలో సాధారణ వ్యక్తులతో పోటీపడి ముందుంటున్నారని తెలిపారు. దివ్యాంగులకు మంచి ప్రభుత్వ ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని తెలిపారు. దివ్యాంగ విద్యార్థులను పాఠశాలలో చేర్పి సాధారణ విద్యార్థులతో సమానంగా విద్యా బుద్ధులు నేర్చుకునే విధంగా ప్రయత్నం చేయాలని అన్నారు. వారికి ప్రతి నెల 550 రూపాయల అలవెన్స్ వస్తుందని తెలిపారు. పూర్తిగా లేవలేకుండా నడవలేని విద్యార్థులను ఇంటి వద్ద హోమ్ బేస్ ఎడ్యుకేషన్ ఇవ్వడం జరుగుతుందని, పాలకుర్తి భవిత సెంటర్లో ప్రతి గురువారము శారీరకవైకల్యం గల విద్యార్థులకు ఉచితంగా ఫిజియోథెరపీ చేస్తున్నామని తెలిపారు. మండలంలోని 18 సంవత్సరాల లోపు ఉన్న దివ్యాంగులకు ఉచితంగా విద్య నేర్పి, ఉచిత పాఠ్య పుస్తకాలు, ఉచిత నోటు పుస్తకాలు, రెండు జతల స్కూల్ యూనిఫార్మ్ అందిస్తామని తెలిపారు. భవిత సెంటర్ కి వచ్చే విద్యార్థులకు ట్రాన్స్పోర్ట్ అలవెన్స్ తో పాటు తల్లిదండ్రులకు ఒకరికి ఎస్కార్ట్ అలవెన్స్ కూడా అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి వచ్చిన దివ్యాంగ విద్యార్థులకు స్వీట్లు,బిస్కెట్లు, పండ్లు అందించారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు పాయం శోభారాణి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిదురాల శ్రీనివాస్, స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్స్ రాజశేఖర్, విజయేందర్, తాడూర్ రమేష్,ఎం ఆర్ సి సిబ్బంది అరుణ, కిషన్, సురేష్ ,సాంబయ్య, మల్లేష్, వీరస్వామి, మల్లికాంబ దివ్యాంగ విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

**బయ్యారం జూనియర్ కళాశాల అడ్మిషన్స్ ప్రారంభం.**
**-కళాశాలలో అడ్మిషన్ తీసుకున్న వారికీ ఉచిత వసతి, భోజన సదుపాయాలు కలవు.**
**-కళాశాల ప్రిన్సిపాల్ నరేంద్ర రాజు.**





బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య.జూన్ 17. బయ్యారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అడ్మిషన్స్ కోసం ప్రిన్సిపాల్ నరేంద్ర రాజు ఆధ్వర్యంలో మంగళవారం మండలంలో క్యాంపెనింగ్ నిర్వహించారు.ఈ క్యాంపెనింగ్ కొరకు అధ్యాపకుల బృందం చర్లపల్లి,ఇర్సులాపురం, కట్టుగూడెం గ్రామలలో ఈ మధ్య టెన్త్ క్లాస్ పాస్ అయిన విద్యార్థిని విద్యార్థులకు, మా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేరమని మోటివేషన్ చేశారు.ఈ కళాశాలలో అడ్మిషన్ తీసుకున్న బాలురకు,బాలికలకు ఉచిత వసతి, భోజన సదుపాయలు ప్రభుత్వం పిఎంఎచ్ బాలుర,బాలికల హాస్టల్స్ ఏర్పాటు చేసింది.కాబట్టి ప్రభుత్వం కళాశాలలో అడ్మిషన్ తీసుకొని ఆర్థికంగా మీ తల్లిదండ్రులకు ఆర్థిక భారం లేకుండా హాస్టల్ ఉచిత వసతి భోజన సదుపాయాలు ఉపయోగించుకోవాలని ఈ సందర్బంగా కళాశాల ప్రిన్సిపాల్ కోరారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు సంతోష్, బాబూలాల్, రాజు, కుమారస్వామి, గిరి, స్నేహ, సదాశివుడు, సరితా, రాజేష్, భాస్కర్ రాజు పాల్గొన్నారు.

## స్పోర్ట్స్ స్కూల్లో ప్రవేశాలకు ఎంపిక పోటీలు

డోర్నకల్ జూన్17: మేజర్ న్యూస్ (సూర్య)తెలంగాణ రాష్ట్రంలోని స్పోర్ట్స్ స్కూల్లో ప్రవేశాలకు ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎంఈఓ లక్ష్మ ఓ ప్రకటణలో తెలిపారు. 2025-26 విద్యా సంవత్సరంలో గాను రాష్ట్రంలోని హకీంపేట్,కరీంనగర్ అదిలాబాద్ ప్రాంతాలలోని స్పోర్ట్స్ స్కూల్ నందు నాలుగో తరగతిలో ప్రవేశాలకు బాలబాలికలకు ఎంపిక పోటీలుఉంటాయన్నారు.ఆసక్తిగల బాలబాలికలు ఈ నెల 19న ఉదయం10 గంటలకు డోర్నకల్ జడ్పీహెచ్ఎస్ లో స్టడీ సర్టిఫికెట్,పాస్ ఫోటోలు,ఆధార్ కార్డ్,జనదృవీకరణ పత్రాలతో మూడో తరగతి పాస్ ఫోటోలు, ప్రోగ్రెస్ కార్డు,కులధ్రువీకరణ పత్రాలతో హాజరు కావాలన్నారు. బాలబాలికలకు 60 సీట్లు ఉంటాయని వివరించారు.8 నుండి 9 ఏళ్ల వయస్సు ఉండాలన్నారు.విద్యార్థులు ఆన్లైన్ లో వివరాలు నమోదు చేసుకొని చేసుకొని రావాలని సూచించారు. మండల స్థాయిలో ఎంపికైన విద్యార్థులకు జిల్లా స్థాయిలో పోటీలు ఉంటాయన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం అమలుపై ప్రత్యేక దృష్టి





**ఇనుగుర్తిలో ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేసిన మండల ప్రత్యేక అధికారి.**
**మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో తనిఖీ.**
**మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలి.**
**మండల ప్రత్యేక అధికారి కృష్ణవేణి.**



ఇనుగుర్తి, జూన్ 17, మేజర్ న్యూస్ (సూర్య): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు జిల్లాలో 90 శాతం గ్రౌండింగ్, మార్కింగ్ పూర్తిచేసుకుని వేగంగా పనులు కొనసాగుతున్నాయి, మండల ప్రత్యేక అధికారులు వారికి కేటాయించిన మండలాలలో పనుల పురోగతినీ పరిశీలించి నిర్మాణ పనులు ముగ్గు పోయడం ప్రారంభించి, స్థానిక పంచాయతీ కార్యదర్శులు అసిస్టెంట్ ఇంజనీర్లు సంబంధిత విభాగాల సిబ్బందితో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి పనులు చురుకుగా కొనసాగేందుకు చర్యలు తీసుకుంటున్నారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి కావలసిన అన్ని వసతులను సౌకర్యాలను కల్పిస్తూ జిల్లా కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారు.అందులో భాగంగానే ప్రతిరోజు ఉదయం సాయంత్రం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పై నివేదికలు పురోగతి తెలుసుకొని ఆలస్యం అయిన చోట స్వయంగా ఆయన పర్యవేక్షిస్తున్నారు.ఈ సందర్భంగా మంగళవారం ఇనుగుర్తి మండల ప్రత్యేక అధికారి ఎస్.కృష్ణవేణి మండల కేంద్రంలోని సోప్పరి పుష్ప భర్త వెంకన్న ఇందిరమ్మ లబ్ధిదారురాలు గృహానికి భూమి పూజ చేసి ముగ్గు పోశారు.అనంతరం మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహాన్ని తనిఖీ చేశారు.పాఠశాలలు పునః ప్రారంభం అయిన నేపథ్యంలో వసతి గృహంలోని తరగతి గదులు, డైనింగ్ హాల్, టాయిలెట్స్, పరిసరాలను ఆమె పరిశీలించారు.ప్రభుత్వం అందించే డైట్ మెనూ ప్రకారం పక్కాగా నాణ్యమైన ఆహారాన్ని అందించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి హరిప్రసాద్, కళాశాల ప్రిన్సిపల్ జయశ్రీ, పంచాయతీ సెక్రెటరీ లక్ష్మీకాంత్ లు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల ప్రభుత్వం



**-రైతుల కోసం అహర్నిశలు కృషి చేస్తున్నది సీఎం రేవంత్ రెడ్డి మాత్రమే,**
**రైతుల శ్రేయస్సు కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం,**
**ఎమ్మెల్యే యశస్విని రెడ్డి,**



పెద్దవంగర, జూన్ 17, (సూర్య న్యూస్)రైతుల యొక్క చిరకాల కోరిక నెరవేరిన రోజు అని స్థానిక ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని పోచారం మరియువ డ్డేకొత్తపల్లి గ్రామాలకు సంబంధించిన బీటీ రోడ్డు సుమారు నాలుగు కోట్లతో మంజూరు కాగా ఈ ప్రధాన రహదారి పనులకు శంకుస్థాపన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి చేశారు. ఈ సందర్భంగా యశస్వి రెడ్డి మాట్లాడుతూ గొట్టిపర్తి, పోచారం, వడ్డెకొత్తపల్లి గ్రామాలను కలుపుతూ రైతులకు మరియు రవాణా సౌకర్యార్థం కోసం ప్రజలందరికీ ఉపయోగపడేలా త్వరితగతిన రవాణాకు ఉపయోగపడనుందని రైతులకు సూచించారు. నాణ్యతతో కూడిన రోడ్డు నిర్మాణం జరగాలని కాంట్రాక్టర్ శ్యాంసుందర్ రెడ్డికి సూచించారు. ఈ సందర్భంగా రైతులు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న ఈ యొక్క రోడ్డు నిర్మాణం మంజూరు చేయించినందుకుగాను ఎమ్మెల్యేకు, ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఈ శ్రీనివాస్, ఏఈ దయాకర్, మండల పార్టీ అధ్యక్షుడు ముద్దసాని సురేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు హమ్యా నాయక్, విజయ్ పాల్ రెడ్డి, జాటోత్ నెహ్రూ నాయక్,ఉపాధ్యక్షుడు రంగు మురళి, సీతారాం నాయక్, గ్రామ పార్టీ అధ్యక్షుడు మద్దెల యాకన్న, కాలేరు కరుణాకర్, మద్దెల వెంకన్న, చిరంజీవి, సారయ్య, మహేందర్, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## డీఎస్సీ 2008 ఉపాధ్యాయులకు తక్షణమే జీతాలు చెల్లించాలి...

## టిపిటిఎఫ్ మండల అధ్యక్షులు గుండు సురేందర్



కేసముద్రం, జూన్ 17: డీఎస్సీ 2008 ఉపాధ్యాయులకు తక్షణమే జీతాలు చెల్లించాలని టిపిటిఎఫ్ కేసముద్రం మండల అధ్యక్షులు గుండు సురేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం కేసముద్రం విలేజ్ ప్రాథమిక పాఠశాలలో భోజన విరామ సమయంలో టిపిటిఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో సంఘం మండల శాఖ అధ్యక్షులు గుండు సురేందర్ మాట్లాడుతూ.. సుమారు 15 సంవత్సరాల పాటు సుదీర్ఘ పోరాటం చేసిన వీరికి కోర్టు ఆదేశాల మేరకు ప్రభుత్వం కాంట్రాక్టు పద్ధతిలో ఉద్యోగాలు ఇచ్చిందని తెలిపారు. డీఎస్సీ 2018 ఉపాధ్యాయులు గత ఐదు నెలలుగా జీతాలు రాక ఆర్థిక ఇబ్బందుల్లో కొట్టుమిట్టాడుతున్నారని, ప్రభుత్వం వెంటనే స్పందించి వీరికి తక్షణమే జీతాలు చెల్లించాలని సురేందర్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ కార్యదర్శి వీసం నర్సయ్య, ఉపాధ్యాయులు అప్పాల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## బోర్వెల్ లారీ కింద పడి మైనర్ బాలుడు మృతి.

## -ఎస్ఐ తిరుపతి.



బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య జూన్ 17.మండలంలోని మిరియాల పెంట గ్రామపంచాయతీ పరిధిలో సోమవారం రాత్రి బోర్వెల్ బండి కింద పడి మైనర్ బాలుడు హిడ్మా( 14) మృతి చెందాడు.ఎస్సై తిరుపతి తెలిపిన వివరాల ప్రకారం మిరియాల పెంట గ్రామంలోని రైతు పొలములో బోర్వెల్ వేసి సోమవారం రాత్రి బోర్వెల్ లారీ కిందనే ఆదమరిచి పడుకోవడంతో లారీ డ్రైవర్ గమనించకుండా బోర్వెల్ సిబ్బందిగా పనిచేస్తున్న హిడ్మా పైనుండి బోర్వెల్ వాహనం వెళ్లడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. మృతుని మామ చుక్క ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయనున్నట్లు,శవాన్ని పోస్టుమార్టం తరలించినట్టు తెలిపారు.

## ముల్కనూర్ సొసైటీని సందర్శించిన పూణే విద్యార్థులు



భీమదేవరపల్లి, జూన్ 17(మేజర్ న్యూస్ సూర్య):హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ సహకార గ్రామీణ పరపతి సంఘాన్ని పూణే విద్యార్థులు మంగళవారం సందర్శించారు. వైకుంఠ మెహతా నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ కో-ఆపరేటివ్ మేనేజ్మెంట్ కి చెందిన పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లమా ఇన్ కోఆపరేటివ్ బిజినెస్ మేనేజ్మెంట్ కోర్సు లో భాగంగా 58 వ బ్యాచ్ కి చెందిన 17 మంది విద్యార్థులు, ముల్కనూర్ సొసైటీని సందర్శించారు. ఈ సందర్భంగా సంఘ కార్యకలాపాలను, రైతులకు సొసైటీ అందిస్తున్న సేవలను గూర్చి అడిగి తెలుసుకున్నారు. ఇందులో ఇన్స్టిట్యూట్ కు చెందిన ఎం. భగవతి, ప్రోగ్రాం డైరెక్టర్ స్వప్నీల్ కాంబ్లే తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ బడిని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత









## జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ రెడ్డి..

## ప్రభుత్వ పాఠశాలలను ఆదరించాలి...

## మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి...

కేసముద్రం, జూన్ 17:కల్వల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు జిల్లా విద్యశాఖ,తెలంగాణ సాంస్కృతిక సారధి ఆధ్వర్యంలో మంగళవారం బడిబాట కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కల్వల జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు బండారు నరేందర్ అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథులుగా కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవ రెడ్డి,జిల్లా విద్యశాఖ అధికారి డాక్టర్ అంద్రు రవీందర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ..ప్రభుత్వ బడులను కాపాడుకోవా ల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందన్నారు. ప్రభుత్వ బడులు సామాజిక వారసత్వ సంపదను పెంపొందిస్తా యని పేర్కొన్నారు. ప్రభుత్వ బడులలో నాణ్యమైన విద్య అందుతుందని,పైసా ఖర్చు లేకుండా పాఠ్యపుస్తకాలు, యూనిఫార్మ్, నోట్ పుస్తకాలు అందించడం జరుగుతుందని, తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో నిష్ణాతులైన ఉపాధ్యాయులు బోధిస్తున్నారని,అలాంటి ఊరుబడిని కాపాడుకోవా ల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు.

**ప్రభుత్వ పాఠశాలలను ఆదరించాలి...**


**మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి..**

కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి మాట్లాడుతూ..ప్రభుత్వము అందించే ఉచిత పథకాలను ఆదరించిన విధంగానే ప్రభుత్వ బడులను సైతం ఆదరించాలని, ప్రజలందరూ తమ పిల్లలను ఊరి పాఠశాలలోనే చేర్పించాలని కోరారు. కలువల ప్రాథమిక పాఠశాలలో తమ పిల్లవాడిని చేర్పించిన యుపిఎస్ నరసింహుల గూడెం ఉపాధ్యాయులు షేక్ సయ్యద్ ను ఘనంగా సన్మానించారు.అదేవిధంగా కల్వల ఉన్నత పాఠశాల 10వ తరగతి టాపర్స్, కే తేజస్విని, వై. వెన్నెల,జి.శివాని లను వారు అభినందించారు. గణితంలో 100/100 మార్కులు సాధించిన వై.వెన్నెలకు పాఠశాల గణిత ఉపాధ్యాయులు తండా సదానందం వెయ్యి రూపాయల నగదు బహుమతిని అందజేయ గా, మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి గారు 3016 రూపాయలు అందజేశారు. అనంతరం ప్రాథమిక పాఠశాలలో 65 అడ్మిషన్లు చేసిన ప్రధానోపాధ్యాయులు కళ్లెం వీరారెడ్డి, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యా యులు బండారు నరేందర్ తోపాటు ఉపాధ్యాయు లను డిఇఓ రవీందర్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి ఘనంగా సత్కరించారు. అనంతరం గ్రామంలో బడిబాట ర్యాలీ ఈ సందర్భంగా గ్రామ కూడలిలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు గిద్దె రాం నరసయ్య,బండ వెంకన్నల బృందం ఆటపాట కార్యక్రమాలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విద్యాశాఖ సెక్టోరియల్ అధికారులు ఆజాద్ చంద్రశేఖర్, అప్పారావు,మండల విద్యాధికారి కాలేరు యాదగిరి,ఉపాధ్యాయులు ఏకాంబరం,తండా సదానందం,ఎం. యాకాంబరం,ఆర్.బిక్షపతి,బాలషౌరెడ్డి,వి. రాజేంద్ర చారి, కే. రాములు,మార్గం శ్రీనివాస్, కె.శంకర్ ,వి.రాము,కే.పార్వతి, ఎండి జుబేర్ అలీ,జి నాగరాజు,ఏ లింగయ్య,గోపి,స్వరూప, శ్రీదేవి, హరికృష్ణ, కృష్ణ, మోహనకృష్ణ, సీఆర్పీ ఉదయ్,రాధ, నవీన్ , తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు మునికుంట్ల ఐలేష్, ఎం భరత్, పరమేష్, బి.యాదగిరి, డప్పు యుగంధర్, వంగూరి శ్రీనివాసరావు, దేశెట్టి ప్రవీణ్ కుమార్ , అశ్విని, అనిల్, కవిత తదితరులు పాల్గొన్నారు.

# బయ్యారం పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకెన్



బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య జూన్ 17. బయ్యారంలో స్థానిక పోలీస్ స్టేషన్ ను మహబూబాబాద్ జిల్లా ఎస్పి సుధీర్ రాంనాథ్ కేకెన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీల్లో భాగంగా పోలీస్ స్టేషన్ రికార్డులను పరిశీలించారు.పెండింగ్ కేసులపై ఆరా తీశారు.ప్రతి వాహనదారుడు హెల్మెట్ వాడేలా అవగాహన కల్పించాలని అన్నారు.నిత్యం ఇసుక అక్రమ తొలకలను అరికట్టాలని,గంజాయి అక్రమ రవాణా,యువకులు గంజాయి బారిన పడకుండా అవగాహనా కార్యక్రమాలు చేపట్టాలని,అదేవిదంగా డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు చేయాలని,బాలికలకు, యువతులకు,మహిళలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీ తిరుపతి రావు,సీఐ రవి కుమార్,ఎస్ఐ తిరుపతి,ఇతర పోలీస్ సిబ్బంది ఉన్నారు.



## ప్రైవేట్ స్కూల్స్ ఫీజుల నియంత్రణ చేయాలి
## బీజేపీ జనగామ సిటీ జనరల్ సెక్రెటరీ పెద్దోజు జగదీష్



జనగామ టౌన్ జూన్ 17( సూర్య ):- జనగామ డి ఈ ఓ భోజన్ కు బిజెపి జనగామ టౌన్ జనరల్ సెక్రటరీ పెద్దోజు జగదీష్ వివరిస్తూజనగామ పట్టణంలో ప్రైవేట్ స్కూళ్ల యాజమాన్యాలు అధిక ఫీజులు వసూలు చేసి పిల్లల తల్లిదండ్రుల భవిష్యత్తుతో ఆడుకుంటున్నారు సి బి ఎస్ సిలబస్ పేరుతో అధిక ఫీజులు వసూలు చేసి సామాన్య ప్రజలు నడ్డి విరుస్తున్నారు. ఫీజుల పేరుతో తల్లిదండ్రుల ప్రాణాలతో చెలగాటాలాడే స్కూల్ యాజమాన్యాలపై కఠిన చర్య తీసుకోవాల్సిందిగా బిజెపి పార్టీ తరఫున డిమాండ్ చేయడం జరిగింది. పుస్తకాలపై అధిక రేటు పెట్టి ఎల్ కే జి నుండి 5000 నుండి 6000 వరకు వసూలు చేస్తూ సామాన్యులను ఇబ్బంది పాలు చేస్తున్నారు 25% పేద ప్రజలకు రాయితీ కల్పించాలని మౌలిక సదుపాయాలు కల్పించి పిల్లలకు నాణ్యమైన విద్యను అందించి పిల్లల ఎదుగుదలకు తోడ్పడాలని కోరారు. ప్రైవేట్ స్కూలు యాజమాన్యాలు తమ స్కూల్ అభివృద్ధి పై దృష్టి పెట్టినతగా పిల్లల చదువు మీద దృష్టి పెట్టడం లేదని తెలిపారు వీటిని దృష్టిలో పెట్టుకొని డీఈవో తగిన చర్యలు తీసుకుని పిల్లలకు తల్లిదండ్రులకు న్యాయం చేయాలని బిజెపి పార్టీ తరుపున డిమాండ్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఓ బి సి నాయకులు గోధుమల అశోక్ రావడం జరిగింది

## తెలుగుదేశం పార్టీ కేసముద్రం మండల నూతన కమిటీ ఎన్నిక
### తెలుగుదేశం పార్టీ కేసముద్రం మండల అధ్యక్షునిగా ఏశబోయిన ఎల్లయ్య
### ప్రధాన కార్యదర్శిగా బోడకుంట్ల సత్యనారాయణ



కేసముద్రం, జూన్ 17: తెలంగాణ తెలుగుదేశం పార్టీ కేసముద్రం మండల అధ్యక్షులుగా మండలంలోని తిమ్మంపేట గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు ఏశబోయిన ఎల్లయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం కేసముద్రం మున్సిపల్ కేంద్రంలో మహబూబాబాద్ పార్లమెంట్ అడహక్ కమిటీ కన్వీనర్ కొండపల్లి రామచందర్ రావు అధ్యక్షతన రాష్ట్ర తెలుగుదేశం పార్టీ పరిశీలకులుగా యనాల అనంతరెడ్డి హాజరై కేసముద్రం టిడిపి మండల పార్టీ ఎన్నికలను నాయకులు,కార్యకర్తల మధ్య ఏకగ్రీవ ఎన్నిక నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ కేసముద్రం మండల అధ్యక్షునిగా ఏశబోయిన ఎల్లయ్య ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమానికి టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి పుల్లయ్య,రాష్ట్ర మాజీ కార్యదర్శిలు ఎండి. ఇమామ్,వెంకట నారాయణ, మహబూబా బాద్ పార్లమెంటు మాజీ అధికార ప్రతినిధి ప్రేమ్ చంద్,కురవి మండల పార్టీ అధ్యక్షుడు వీరస్వామి, మహబూబా బాద్ మాజీ మండల పార్టీ అధ్యక్షుడు బొమ్మ వెంకటేశ్వర్లు హాజర య్యారు.అదేవిధంగా మండల పార్టీ ఉపాధ్యక్షులుగా యాసారపు నరసయ్య, ప్రధాన కార్యదర్శిగా బోడకుంట్ల సత్య నారాయణ, కార్యనిర్వాహక కార్యదర్శులు గూడేలు ముత్తయ్య,గుగులోత్ లక్ష్మణ్,భూక్య లచ్చిరాం, కార్యదర్శులుగా ఆవుల సారయ్య,షేక్ దలాల్ షరీఫ్, కోశాధికారిగా గుర్రాల స్వరూప లను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షులుగా నూతనంగా ఎన్నికైన ఏశబోయిన ఎల్లయ్య మాట్లాడుతూ... కేసముద్రం మండలంలో తెలుగుదేశం పార్టీని మరింత బలోపేతం చేస్తానని,రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో టిడిపి అభ్యర్థులు గెలిచేందుకు శాయశక్తుల కృషి చేస్తానని అన్నారు.తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర,జిల్లా,మండల నాయకులకు,కార్యకర్తల కు హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలుపు తున్నట్లు తెలుగుదేశం పార్టీ కేసముద్రం మండల అధ్యక్షులు ఏశబోయిన ఎల్లయ్య అన్నారు.

# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన







### -ప్రజలకు మౌలిక సదుపాయాలు అందించడమే లక్ష్యం,
### -ప్రకటనలకే కాదు ప్రజా ప్రయోజనాలకే అధిక ప్రాధాన్యం,
### -సిఆర్ఆర్ నిధులతో గ్రామాలకు పునర్దశ,
### -గ్రామాల శుభ్రత, రవాణా సౌకర్య సౌలభ్యమే లక్ష్యం,
### పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి,

పెద్దవంగర, జూన్ 17, (సూర్యా న్యూస్)ప్రజలకు మౌలిక సదుపాయాలు అందించడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని అన్ని గ్రామాలలో వివిధ పనులకు గాను శంకుస్థాపనలు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటనలకే కాకుండా ప్రజా ప్రయోజనాలకే అధిక ప్రాధాన్యమిస్తూ ప్రజల చెంతకే ప్రజాపాలనంటూ కొనసాగుతుందని, మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వమని నిరూపిస్తూ, ప్రభుత్వ పథకాలు ప్రతి కుటుంబానికి చేరే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకెళ్తుందని అన్నారు. సి ఆర్ ఆర్ నిధుల ద్వారా ప్రతి గ్రామానికి సిసి రోడ్లు,బిటి రోడ్లు, డ్రైనేజీలను నిర్మించడమే లక్ష్యంగా ప్రజల సౌకర్యార్థం కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని సూచించారు. మండలంలో పెద్దవంగరకు 19 లక్షలు, కాన్వాయ్ గూడెం ఐదు లక్షలు, కొరిపెల్లి 17 లక్షలు, వడ్డేకొత్తపల్లి 13 లక్షలు, అవుతాపురం 10 లక్షలు, పోచంపల్లి 15 లక్షలు, అమన్ విలువ గంట్లకుంట పది లక్షలు, పోచారం ఐదు లక్షలు, చిట్యాల ఐదు లక్షలు, వడ్డేకొత్తపల్లి అంగన్వాడి కేంద్రానికి 12 లక్షలు, సీసీ రోడ్డు మరియు డ్రైనేజీ పనులకు నిధులు మంజూరు కాగా శంకుస్థాపన ఎమ్మెల్యే యశశ్విని రెడ్డి చేశారు.

వడ్డేకొత్తపల్లి గ్రామంలో ప్రభుత్వ పాఠశాల యందు విద్యార్థిని విద్యార్థులకు నోట్ బుక్స్ మరియు పెన్నులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ డి ఈ శ్రీనివాస్, ఎమ్మార్వో మహేందర్, ఎంపీడీవో వేణుమాధవ్,ఏఈ దయాకర్, ఏవో స్వామి నాయక్,మండల పార్టీ అధ్యక్షుడు ముద్దసాని సురేష్, సీనియర్ నాయకుడు జాటో నెహ్రూ నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు హమ్యా నాయక్, మండల ఇన్చార్జి విజయపాల్ రెడ్డి,మండల ఉపాధ్యక్షుడు రంగు మురళి, మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు సీతారాం నాయక్, గోపాల్ నాయక్, ముత్తినేని శ్రీనివాస్, మల్లికార్జున చారి, ఉపేందర్ బండారి వెంకన్న,పన్నీరు వేణు, హరికృష్ణ, శ్రీనివాస్, ఉపేందర్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బడిని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత

-ఏ . రవీందర్ రెడ్డి






మహబూబాబాద్ జూన్ 17మేజర్ న్యూస్ (సూర్య) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కలవల లోజిల్లా విద్యశాఖ, తెలంగాణ సాంస్కృతిక సారధి ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బండారు నరేందర్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా కేసముద్రం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గంట సంజీవ రెడ్డి, జిల్లా విద్యశాఖ అధికారి డాక్టర్ ఏ. రవీందర్ రెడ్డి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ బడులను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందన్నారు. ప్రభుత్వ బడులు సామాజిక వారసత్వ సంపదను పెంపొందిస్తాయని, ప్రభుత్వ బడులలో నాణ్యమైన విద్య అందుతుందని, పైసా ఖర్చు లేకుండా పాఠ్యపుస్తకాలు, యూనిఫార్మ్, నోట్ పుస్తకాలు అందించడం జరుగుతుందని, నిష్ణాతులైన ఉపాధ్యాయులు బోధిస్తున్నారని, అలాంటి ఊరు బడిని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. మార్కెట్ కమిటీ చైర్మన్ సంజీవరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వము అందించే ఉచిత పథకాలను ఆదరించిన విధంగానే ప్రభుత్వ బడులను కూడా ఆదరించాలని, ప్రజలందరూ తమ పిల్లలను ఊరి పాఠశాలలోనే చేర్పించాలని కోరారు. కలవల ప్రాథమిక పాఠశాలలో తమ పిల్లవాణ్ణి చేర్పించిన యుపిఎస్ నరసింహుల గూడెం ఉపాధ్యాయులు ఎస్ కే.సయ్యద్ ను ఘనంగా సన్మానించారు. అదేవిధంగా కలవల ఉన్నత పాఠశాల పదవ తరగతి టాపర్స్, కే. తేజస్విని, వై.వెన్నెల, జి.శివాని లను కూడా అభినందించారు. గణితంలో వందకు వంద మార్కులు సాధించిన వై.వెన్నెలకు పాఠశాల గణిత ఉపాధ్యాయులు తండా సదానందం వెయ్యి రూపాయల నగదు బహుమతిని అందజేయగా, మార్కెట్ కమిటీ చైర్మన్ సంజీవరెడ్డి 3016 రూపాయలు అందజేశారు. తర్వాత ప్రాథమిక పాఠశాలలో 65 అడ్మిషన్లు చేసిన ప్రధానో పాధ్యాయులు వీరారెడ్డి, ఉన్నత పాఠశాల ప్రధానోపా ధ్యాయులు నరేందర్ ని, మిగతా ఉపాధ్యాయులను డిఇఓ ,సంజీవరెడ్డి ఘనంగా సత్కరించారు. అనంతరం బడిబాట ర్యాలీ తీయడం జరిగింది. గ్రామ కూడలిలో తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు గిద్దె రాం నరసయ్య, బండ వెంకన్నల బృందం ఆటపాట కార్యక్రమాలను నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో జిల్లా డిపిఆర్ఓ రాజేంద్రప్రసాద్, డిస్టిక్ మేనేజర్ సివిల్ సప్లై కృష్ణవేణి, విద్యాశాఖ జిల్లా సెక్టోరియల్ అధికారి చంద్రశేఖర్ ఆజాద్, డీఎస్ఓ అప్పారావు , మండల విద్యాధికారి కాలేరు యాదగిరి, ఉపాధ్యాయులు ఏకాంబరం, తండా సదానందం, ఎం యాకాంబరం, ఆర్ బిక్షపతి బాలషౌరెడ్డి , వి రాజేంద్ర చారి, కే రాములు, మార్గం శ్రీనివాస్, ఫిజికల్ డైరెక్టర్ కొప్పుల శంకర్ ,వి రాము, కే పార్వతి, ఎండి జుబేర్ అలీ, జి నాగరాజు,ఏ లింగయ్య,గోపి,స్వరూప, శ్రీదేవి, హరికృష్ణ, కృష్ణ, మోహనకృష్ణ సిఆర్పి ఉదయ్, రాధ,నవీన్, తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు మునికుంట్ల ఐలేష్, ఎం భరత్, పరమేష్, బి .యాద గిరి, డప్పు యుగంధర్, వంగూరి శ్రీనివాసరావు, దేశెట్టి ప్రవీణ్ కుమార్ , అశ్విని, అనిల్, కవిత,తదితరులు పాల్గొన్నారు

# బయ్యారం పెద్ద చెరువులో రాత్రి వేళ మట్టి అక్రమ తవ్వకాలు









**-శని,ఆదివారం అయితే చాలు మట్టి అక్రమార్కులకు పండగే.**

**-చెరువు దగ్గర ఎత్తయిన ప్రదేశంలో గుట్టలుగా మట్టి డంపులు ఏర్పాటు.**

**-ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి.**

**-చోద్యం చూస్తున్న సంబంధిత శాఖ అధికారులు.**

బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,జూన్ 16.మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలో నామాలపాడు పరిధిలో ఆదివారం రాత్రి బయ్యారం పెద్ద చెరువు మట్టి కొంతమంది ఇటుక బట్టి వ్యాపారులు మైనింగ్, రెవెన్యూ, ఇరిగేషన్ శాఖ అధికారుల నుండి ఎటువంటి అనుమతులు లేకుండా మట్టిని అక్రమంగా తొలకాలు సాగిస్తున్నారు. బట్టి యజమానులు వక్రమార్గంలో ప్రభుత్వ ఆదాయానికి రాయాల్టికి గండి కొడుతూ శనివారం, ఆదివారం రాత్రి వేళల్లో నిబంధనలు ఏవి మాకు లేవంటూ రాజు మార్గంలో రాత్రి వేళలో బయ్యారం పెద్ద చెరువులో మట్టిని రెండు జేసిబి యంత్రాల సహాయంతో మట్టి తొవ్వుతూ చెరువు పక్కనే ఉన్న మెట్ట ప్రాంతంలో మట్టిని గుట్టలుగా,డంపులుగా నిలువ చేసుకుంటున్నారు. దీని ద్వారా మైనింగ్ శాఖకు రావాల్సిన రాయాల్టీ లక్షల రూపాయిలకు గండిపెడుతున్నారు. అక్రమ మట్టి తోలకాలు అరికట్టవలసిన అధికారులు మీనా వేషాలు లెక్కడుతూ మాకేమీ పట్టవంటూ అక్రమ మట్టి తోలకాలపై కన్నెత్తి చూడకపోవడంపై మండల ప్రజలలో స్థానికులలో పలు అనుమానాలు రేకెత్తిస్తున్నాయి. మండలంలో సుమారుగా 30 నుంచి 40 ఇటుక బట్టీలు తమ కార్యకలాపాలను నిర్వహిస్తున్నాయి. వీటిలో కొన్ని బట్టీల యజమానులు,తమ రాజకీయ పలుకుబడి తో ఎటువంటి అనుమతి లేకుండా,తమ కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. బట్టి వ్యాపారులు తమ మట్టి కోసం అనుమతుల లేకుండా చెరువు శిఖం భూములలో కొంతమంది ఎటువంటి సేద్యం చేయకున్నా గతంలో రెవెన్యూ అధికారులు సుమారుగా వందల మంది రైతులకు,నామలపాడు,రాయకుంట చెరువు, ముందు కొత్తగూడెం, సుద్దరేవు, కిష్టాపురం, కాచన పల్లి, మూలపోచారం గ్రామాల రైతులకు సాగు పట్టాలు ఇచ్చి ఉన్నారు. ఇదే అదునుగా భావించి శిఖం భూములలో సేద్యం కానీ భూములను రికార్డులలో చూపెట్టి మైనింగ్ శాఖ ద్వారా మట్టి అనుమతులు పొంది,తమకు కావలసిన మట్టిని మైనింగ్ శాఖకు రాయాల్టీ ద్వారా క్యూబిక్ మీటర్ కి 45 రూపాయలు చొప్పున మీ సేవ ద్వారా ఆన్లైన్ ద్వారా చెల్లించి మట్టిని తరలిస్తున్నారు. ఇంతవరకు బాగానే ఉన్నా, కొంతమంది నిబంధనలకు తూట్లు పొడుస్తూ,మైనింగ్ శాఖ,రెవిన్యూ,ఐబి శాఖ అనుమతులు లేకుండా మట్టిని తరలిస్తున్నారు.

**గుట్టలుగా మట్టి డంపులు..!**

చెరువులో మట్టిని పలుచోట్ల డంపులుగా నిలువ చేసిన మట్టి సుమారుగా 1500 నుండి 2000 ట్రాక్టర్ ల మట్టి డంపులుగా నిల్వ చేసి, నిలువచేసిన మట్టి ని బట్టి యజమానులు, తమ తమ భట్టిలలో ఉన్న మట్టి వాడకం తర్వాత,నిల్వ చేసిన మట్టిని (డంపులను) అన్ సీజన్ టైములో ట్రాక్టర్ లతో వారి,వారి బట్టీలకు తరలించనున్నట్లు స్తానికులు ఆరోపిస్తున్నారు.

**ఇరిగేషన్ అధికారి కృష్ణ వివరణ కోరగా....**

బయ్యారం చెరువు మట్టి అనుమతులపై ఇరిగేషన్ శాఖ ఎటువంటి అనుమతులను మంజూరు చేయలేదు. చెరువు శిఖం భూములలో గతంలో రెవెన్యూ అధికారులు మట్టి కోసం రైతుల పట్టా శిఖం భూములలో మట్టి అనుమతులు ఇచ్చారు. మట్టి విషయంపై మాకేమి సంబంధం లేదు.

**మహబూబాబాద్ జిల్లా మైనింగ్ అధికారి వెంకటరమణను వివరణ కోరగా..**

బయ్యారం చెరువు మట్టి అక్రమ తోలకాలపై వివరణ కోరగా మే 14 నుండి మే 30 వరకు నామాలపాడు ఇటుక బట్టి వారు ఏడుగురు మాత్రమే మా నుండి అనుమతి తీసుకుని ఒక్కొక్కరు 300 నుండి 500 క్యూబిక్ మీటర్లకు మాత్రమే ఆన్ లైన్ ద్వారా అనుమతి పొంది మట్టి తీసుకున్నారని,ఈ మధ్యకాలంలో ఎవరికి మా శాఖ నుండి మట్టి అనుమతులు మంజూరు చేయలేదు. ఎవరైనా రాత్రి సమయంలో చెరువు శిఖం భూమిలో అక్రమ మట్టి తోలకాలు చేసినట్లయితే,వారి అక్రమ డంపులను క్షేత్రస్థాయిలో పరిశీలించి,చర్యలు తీసుకునేందుకు,తాహశీల్దార్ కు ఉత్తర్వులు ఇవ్వడం జరుగుతుందని దీనిపై రెవెన్యూ ,పోలీస్,ఇరిగేషన్ శాఖలు సంయుక్తంగా రైడింగ్ నిర్వహించి,యాక్షన్ తీసుకోవడం జరుగుతుందని అన్నారు.

**బయ్యారం మండల తాహశీల్దార్ నాగరాజు వివరణ కోరగా.....**

బయ్యారం పెద్ద చెరువు పరిధిలో ఈ సంవత్సరం జూన్ 1 నుండి నేటి వరకు ఎవరికీ శిఖం రైతులు పట్టా భూముల నుండి మట్టి అనుమతుల కోసం దరఖాస్తు చేసుకోలేదు. ఎవరు మట్టి అనుమతులు పొందలేదు. ఎవరైనా అక్రమ మట్టితోలకాలు నిర్వహిస్తే,రెవిన్యూ యాక్ట్ ప్రకారం, వాహనాలను సీజ్ చేసి చర్యలు తీసుకుంటామన్నారు.

# పక్కా రోడ్డు నిర్మించాలి....



మహబూబాబాద్ జూన్ 17 మేజర్ న్యూస్ (సూర్య)మహబూబాబాద్ ఎంఎల్ఏ డాక్టర్ భూక్యా మురళీనాయక్ కు క్యాంపు కార్యాలయం లో మహబూబాబాద్ పాతబజారు లోని మహర్షి స్పాఠశాల పక్కన గల మున్సిపల్ పిల్లల పార్క్ కు మెయిన్ రోడ్డు నుండి పార్క్ వరకు పక్కా రోడ్డు నిర్మాణం, పార్క్ లో వాష్ రూమ్ ల ఏర్పాటు, తాగునీటి సౌకర్యం కల్పించాలని మంగళవారం తెలంగాణ పీపుల్స్ జాయింట్ యాక్షన్ కమిటీ (టి పి జె ఏ సి) తరుపున విజ్ఞాపన పత్రం సమర్పించగా ఏం ఎల్ ఎ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమం లో టి పి జె ఏ సి బాధ్యులు మైస శ్రీనివాసులు, పొక్కుల సదానందం, సోమ విష్ణు వర్ధన్, షేక్ జానీ లు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్పోర్ట్స్ స్కూల్ ప్రవేశాలకు దరఖాస్తు



తరిగొప్పుల జూన్ 17 మేజర్ న్యూస్ సూర్య తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ స్కూల్ పాఠశాల కొరకు ఈనెల 19వ తేదీ లోపు సెలక్షన్ చేసి 25 తారీఖున ఉదయం 9 గంటలకు జనగామ జిల్లాలోని ధర్మకంచలోనీ మినీ స్టేడియంలో జరిగే జిల్లాస్థాయి ఎంపికలకు పంపవలసి ఉంటుందని మండల ఎంఈఓ జానకి ఆధ్వర్యంలో సెలక్షన్ చేస్తారని తెలిపారు ఈ మండల కమిటీ సమావేశంలో హరిగోప్పుల ఆర్సీలో నిర్వహించబడతాయని వారు తెలిపారు.

## ఐదు సంవత్సరాల లోపు పిల్లలను అంగన్వాడి కేంద్రాలకు పంపాలి

## ..సూపర్వైజర్ నాగమణి

## అమ్మమాట అంగన్వాడిబాటతో చిన్నారులలో కలిగిన ఉత్సాహం.....



నెల్లికుదురు జూన్ 17 మేజర్ న్యూస్(సూర్య) ఐదు సంవత్సరాలలోపు పిల్లలను అంగన్వాడీ కేంద్రాలలో చేర్పించాలని సూపర్వైజర్ నాగమణి అన్నారు.మంగళవారం మండలంలోనితొర్రూరు ప్రాజెక్టు నెల్లికుదురుమొదటిసెక్టర్ వస్త్రాం తండాగ్రామపంచాయతీలోని,లాలు తండా,లాస్యతండాఅంగన్వాడి సెంటర్లలో సూపర్వైజర్ ఆధ్వర్యంలోచిన్నారులకు,గర్భిణీలకు బాలింతలకుఅవగాహన కల్పించి ఐదేళ్లలోపు పిల్లలను అంగన్వాడీలో చేర్పించాలని సూచించారు. అనంతరం సూపర్వైజర్ నాగమణి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకుఅంగన్వాడీ కేంద్రంలో మహిళలకు బాలింతలకు చిన్నారులకు ఎగ్ బిర్యాని వండివడ్డించారని,ఐదేళ్ల లోపు చిన్నారుల పేర్లుఅంగన్వాడి కేంద్రాలలోనమోదు చేయాలని,చిన్నారులకు ఆటపాటలతో కూడిన విద్యతోపాటుపౌష్టిక ఆహారం అందుతుందని అన్నారు.చిన్నారుల ఎదుగుదలకు,మహిళల ఆరోగ్యానికిఅంగన్వాడి కేంద్రాలు భరోసాగా నిలుస్తున్నాయని అన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లుతోట్ల వెంకటలక్ష్మి,లక్ష్మి,వసంత, గర్భిణీలు బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి



పాలకుర్తి జూన్ 17 మేజర్ న్యూస్ (సూర్య)పాలకుర్తి మండల కేంద్రం లో రోడ్డు ప్రమాదంలో ఓ మహిళ అక్కడికక్కడే మృతి చెందిన ఘటన మంగళవారం చోటు చేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం పట్టణ కేంద్రంలోని మొండ్రాయి రూట్ లో బైకు, బొలెరో ఢీ కొనగా బైకుపై వస్తున్న చెన్నూరు గ్రామానికి చెందిన పండుగ చైతన్య (38) అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు.పోలీసుల కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.ఈ ఘటనకు సంబంధించి ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# నిరుపేదల పక్షాన ఆశాజ్యోతి గా మారిన ఆకుతోట సతీష్

## పుట్టినరోజువేడుకలలో

## విద్యార్థులకు నోటు బుక్కులపంపిణీ

## నిరుపేదలకు ఆర్థిక సహాయం

## అందించిన గోప్ప వ్యక్తి సతీష్



నెల్లికుదురుజూన్17 మేజర్ న్యూస్(సూర్య) నిరుపేదలకుఅండగానిలుస్తూనిరుపేదవిద్యార్థులకు నోటుబుక్కులుఅందిస్తూ నిరుపేదల పక్షాన ఆశాజ్యోతి గా ఆకుతోట సతీష్ నిలుస్తున్నారు. మంగళవారం మండలంలోని రామన్నగూడెం గ్రామానికి చెందినకాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఆకుతోట సతీష్ జన్మదిన వేడుకలను మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో కార్యకర్తలు,అభిమానుల సమక్షంలోఘనంగా నిర్వహించి,కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. అనంతరంమండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలతో పాటు రామన్నగూడెం లోని ప్రాథమిక పాఠశాలలోదాదాపుగా 300 మంది నిరుపేద విద్యార్థులకు నోటుబుక్కులు, స్టేషనరీ సామాన్లు,వంద మంది విద్యార్థులకు షూ ల కోసం ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఆయన స్వగ్రామమైన రామన్నగూడెం లోనే నిరుపేదలకు ఆర్థిక సహాయాన్ని అందజేశారు.సతీష్ మాట్లాడుతూగ్రామ నిరుపేద విద్యార్థులకు ఆర్థిక సహాయం అందిస్తారనిచదువుకు అవసరమైన సదుపాయాలు కలిపిస్తాననిభరోసా కల్పించానని తెలిపారు.నిరుపేద విద్యార్థులకు నిరుపేదలకుతన వంతు సహాయం అందించినందుకు చాలా ఆనందంగా ఉందని,భవిష్యత్తులో మరిన్ని సేవలందిస్తాననిఅన్నారు.తన పుట్టినరోజు వేడుకలు నిర్వహించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీనాయకులు తదితరులు ఉన్నారు.

# ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న భూ సమస్యలకు పరిష్కారం





## కొనసాగుతున్న భూ భారతి రెవెన్యూ సదస్సులు

## అన్నదాతల్లో చిగురిస్తున్న ఆశలు

## జనగామ ఆర్డీవో గోపి రామ్

## దేవరుప్పుల తహసీల్దార్ ఆడెపు అండాలు

దేవరుప్పుల జూన్ 17 మేజర్ న్యూస్ (సూర్య):భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న భూ భారతి రెవెన్యూ సదస్సులో భాగంగా మంగళవారం దేవరుప్పుల మండలంలో చిన్నమడూర్ గ్రామంలో తహసీల్దార్ ఆడెపు అండాలు అధ్యక్షతన నిర్వహించిన భూ భారతి రెవెన్యూ సదస్సులో జనగామ ఆర్డీవో గోపి రామ్ పాల్గొని మాట్లాడారు. భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా దేవరుప్పుల మండలంలో నిర్వహిస్తున్న భూ భారతి రెవెన్యూ సదస్సుల్లో దరఖాస్తులు వెల్లువెత్తుతున్నాయని అన్నారు. మండలంలో ఈ నెల 19 వరకు సదస్సులు కొనసాగనున్నాయని, సమావేశాల అనంతరం వచ్చిన దరఖాస్తుల ఆధారంగా ఫిర్యాదు సమర్పించిన రైతుతోపాటు సమీపంలోని కర్షకులకు అధికారులు నోటీసులు జారీ చేయడం జరుగుతుందని, ఇద్దరి వద్దనున్న దస్త్రాలతోపాటు ఆధారాలను సమర్పించేందుకు ఏడు రోజుల సమయం ఇస్తారన్నారు. నిర్దేశిత గడువు లోపు సమర్పించిన ఆధారాలు, దస్త్రాలను పరిశీలించి రెవెన్యూ కార్యాలయంలోని దస్త్రాలతో పోల్చిన అనంతరం సదరు దరఖాస్తు వాస్తవికతను తీర్చడం జరుగుతుందని తెలిపారు.

**సాదాబైనామా దరఖాస్తులే ఎక్కువ..**

దేవరుప్పుల మండలంలో కొన్నేళ్లగా పడుతున్న సాదాబైనామాకు సంబంధించిన అర్జీలే అధికంగా వస్తున్నాయని, తర్వాత అసైన్డ్ భూములకు సంబంధించినవి, మ్యుటేషన్ పెండింగ్, డీఎస్ పెండింగ్, విస్తీర్ణంలో తేడాలు, ప్రభుత్వ భూములు, ఇతర సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను రైతులు అందజేస్తున్నారని తెలిపారు. గ్రామాల వారీగా వచ్చిన అర్జీలను క్యాటగిరీలుగా విభజించి కంప్యూటర్ ఆపరేటర్ల ద్వారా అంతర్జాలంలో నిక్షిప్తం చేస్తున్నారని తెలిపారు. సాదాబైనామా అంశం కోర్టు పరిధిలో ఉండటంతో వాటిని మినహాయించి మిగిలిన వాటిని పరిశీలిస్తున్నారని అన్నారు. రెవెన్యూ గ్రామాల వారీగా నోటీసులు జారీ చేసి.. సమస్యల పరిష్కారానికి యత్నించడం జరుగుతుందని, క్షేత్రస్థాయిలోని సమస్యలను ఆర్డీవో కార్యాలయానికి సిఫార్సు చేస్తున్నారని తెలిపారు.

**రైతులలో చిగురిస్తున్న ఆశలు..**

ఏళ్లుగా పెండింగ్లో ఉన్న భూసమస్యలను పరిష్కరించేందుకు రెవెన్యూ యంత్రాంగం అర్జీలు స్వీకరిస్తుండటంతో అన్నదాతల్లో ఆశలు చిగురిస్తున్నాయని, మండలంలో అత్యధికంగా వస్తున్న సాదాబైనామాల క్రమబద్ధీకరణకు భూభారతి చట్టంలో ప్రత్యేక నిబంధనలున్నాయని, తెల్లకాగితాలపై రాసుకుని కొనుగోలు చేసిన భూముల క్రమబద్ధీకరణ జరుగుతుందని రైతులు భావిస్తున్నారు. కోర్టు చిక్కుముళ్లు వీడితే మండలంలో సాదాబైనామాల అర్జీదారుల సమస్య పరిష్కారానికి మార్గం సుగమం కానుందని ఆర్డీవో తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ విజయ్ కుమార్ మండల గిర్ధవార్ రాజు ఏఎస్ఓ మనోజ్ కుమార్ మండల సర్వేయర్ అరుణ జ్యోతి జూనియర్ అసిస్టెంట్ లు వెంకటేష్ నరేందర్ రికార్డ్ అసిస్టెంట్ లు మహేందర్ మంజుల అటెండర్ లు అక్బర్ చంద్రయ్య రేణుక వీఆర్ఏలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి స్కూల్ లో పాము కలకలం



భీమదేవరపల్లి, జూన్ 17(మేజర్ న్యూస్ సూర్య):హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం మాణిక్యాపూర్ గ్రామంలోని అంగన్వాడి స్కూల్ లో మంగళవారం పాము కనిపించడం కలకలం రేపింది. పక్కనే ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఆవరణలో పల్లె ప్రకృతి వనాన్ని ఏర్పాటు చేయడం వల్ల పాఠశాల పరిసరాల్లో నిత్యం పాములు సంచరిస్తున్నాయని గ్రామస్తులు ఆరోపించారు. పాఠశాలలో ఏర్పాటుచేసిన పల్లె ప్రకృతి వనాన్ని వేరే చోటుకు మార్చాలని విద్యార్థుల తల్లిదండ్రులు గతంలో అధికారులకు విన్నవించిన పట్టించుకోవడంలేదని వాపోయారు. దీంతో పాఠశాలకు, అంగన్వాడి స్కూల్ కు పిల్లలను పంపించాలంటే తల్లిదండ్రులు భయాందోళనకు గురవుతున్నారు. కాగా మంగళవారం సాయంత్రం పాము సంచరించే సమయంలో పిల్లలు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పిందని, వెంటనే సంబంధిత అధికారులు స్పందించి పాఠశాలలోని పల్లె ప్రకృతి వనాన్ని వేరే ప్రాంతానికి మార్చాలని విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# ఏసిబీకి పట్టుబడ్డ డిఈఓ పాణిని ని ఉద్యోగం నుంచి తొలిగించాలి

## -టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి గొప్ప సమ్మారావు



మంగపేట, జూన్ 17, సూర్య(మేజర్ న్యూస్):ఏసిబికి పట్టుబడ్డ డిఈఓ పాణిని ని వెంటనే ఉద్యోగం నుంచి తొలగించాలని టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి గొప్ప సమ్మారావు అన్నారు. మంగళవారం యుటిఎఫ్ నాయకుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అత్యవసర సమావేశంలో గొప్ప సమ్మారావు హాజరై మాట్లాడుతూ ములుగు జిల్లా విద్యాశాఖాధికారి %+% పానిని పై ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ అనేక సార్లు జిల్లా కలెక్టర్ కి, మంత్రి కి ఫిర్యాదు చేసినా వారిని తప్పుదోవ పట్టించి ఇంతకాలం తన అక్రమ వసూళ్లు కొనసాగించాడని మండిపడ్డారు. అక్రమ డెప్యూటేషన్ పేరిట ఏజెన్సీ ప్రాంతం లో అధిక సంఖ్యలో పిల్లలున్న పాఠశాలల నుండి ఉపాధ్యాయులను పిల్లలు లేని జిల్లా కేంద్రానికి దగ్గరగా ఉన్న పాఠశాలలకు పంపించాడని తెలిపారు. పాఠశాలలకు వచ్చిన స్పోర్ట్స్ గ్రాంట్ ను తనకు పంపమని హెచ్ ఎం ల పై ఒత్తిడి చేసి, తను ఓ ఏజెన్సీ దగ్గర నాసిరకం, గ్రాంట్ లో సగం ధర కూడా చేయని ఆటవస్తువులు ఒక ట్రంక్ పెట్టెలో పంపాడని, సదరు ఏజెన్సీ నుండి పెద్ద మొత్తం లో కమిషన్ కూడా తీసుకున్నాడని మండిపడ్డారు. డిఈఓ అవినీతి, అక్రమాలపై ఉపాధ్యాయ సంఘాలు పిర్యాదు చేస్తే, సంఘాలపైనే అధికారులకు తప్పుడు సమాచారం ఇచ్చి తన ఇష్టారీతిన వ్యవహరించి జిల్లా విద్యాశాఖ కార్యాలయానికి మచ్చతెచ్చాడని అన్నారు. జూనియర్ అసిస్టెంట్ దిలీప్ ని సైతం ఉద్యోగం నుండి తొలగించాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ ములుగు జిల్లా కోశాధికారి ఎమ్ వెంకటస్వామి, జిల్లా కార్యదర్శి కొండ చెంచయ్య, మంగపేట మండల అధ్యక్షులు గుండం పురుషోత్తం, ప్రధాన కార్యదర్శి జి శ్రీనివాస్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఫౌండేషన్ తరపున పేద విద్యార్థులకు సాయం


**- బిజెపి జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్**

**- రాష్ట్ర స్థాయి ర్యాంకర్ "అక్షర"కు అభినందనలు**



వరంగల్ టౌన్, జూన్ 17, మేజర్ న్యూస్ సూర్యగంట రవికుమార్ ఫౌండేషన్ తరపున పేద విద్యార్థులకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర గురుకుల ఐదవ తరగతి ప్రవేశ పరీక్ష ఫలితాలలో రాష్ట్రస్థాయి ర్యాంకు సాధించిన గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్ ఎన్టీఆర్ నగర్ కు చెందిన బావండ్లపల్లి అక్షర ను మంగళవారం బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ అభినందించి ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ మొదటి నుండి ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న అక్షర గురుకుల ప్రవేశ ఫలితాలలో రాష్ట్ర ర్యాంకు సాధించి చదువుకు పేదరికం అడ్డు కాదని నిరూపించారని అన్నారు. గంట రవికుమార్ ఫౌండేషన్ తరుపున భవిష్యత్తులో అక్షర చదువుకు తమ వంతు సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎన్టీఆర్ నగర్ ప్రభుత్వ పాఠశాల హెచ్ఎం బద్రునాయక్, ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ రఫీ ఫౌండేషన్ సభ్యులు సామల వేణు, కందుకూరి విజయ్ కుమార్, కాల్వల వాసు, కాళీ రాజు, బోడకుంట్ల శివకుమార్ స్థానికులు బొల్లె సాంబయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మకూరు ప్రత్యేక అధికారి గారు మమ్ములను చూడరా





ఆత్మకూరు జూన్ 17 మేజర్ న్యూస్ (సూర్య): మంగళవారం ఆత్మకూరు మండల కేంద్రంలోని జాతీయ రహదారి కి ఉన్నటువంటి విద్యుత్ దీపాలలో సంవత్సరాల తరబడి గుడ్డి దీపాలై నిలబడిపోయాయి. ప్రత్యేక అధికారి పరిపాలనలో విద్యుత్ దీపాలైన మేము లేమా. ఓహో రాత్రి కదా ప్రత్యేక అధికారి మరియు సిబ్బంది సాయంకాలం ఐదు గంటలకే డ్యూటీలు దిగిపోతారు కదా అందుకని విద్యుత్ దీపాలమైన మమ్ములను పట్టించుకునే అధికారులే లేరు .ఇంతకుముందు వెలిగినటువంటి రోడ్డు మీ ది విద్యుత్ దీపాలు ఇప్పుడు వెలగడం లేదని వచ్చి పోయే ప్రయాణికులు ఆత్మకూరు పరిపాలన అధికారులు ఏ ఉద్దేశంతో పట్టించుకోవడం లేదా ఎన్నో రకాలుగా వాపోతున్నారు. పరిపాలన అధికారులకు నిమ్మకు నీరెత్తినట్టు కూడా అనిపించడం లేదని గ్రామ ప్రజలు చెప్పుకుంటున్నారు. ఇకనైనా రోడ్డుమీద ఉన్న విద్యుత్ దీపాలైన మమ్ములను పట్టించుకోని వెలిగించండి.